PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 62 | విజయవాడ, బుధవారం 2 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 2 October 2024 | Rs

ప్రజా సమస్యలపై సమర భేరి

- అక్టోబరు 15–నవంబరు15 మధ్య ప్రచారోద్యమం
- ఇజ్రాయిల్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా 7న నిరసన
- సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు

7

పింఛను అందజేస్తున్న సీఎం చంద్రబాబు

ఇరాన్ ప్రతీకారం

ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణుల వర్షం

పశ్చిమ జెరూసలెం, టెల్ అవీవ్‌లో పేలుళ్లు

లెబనాన్‌పై ఇజ్రాయిల్ భూతల దాడులు

ఇజ్రాయిల్ రాజధాని జెరూసలెం వైపుగా దూసుకెళ్తున్న ఇరాన్ క్షిపణులు (రాత్రి 11 గంటల ప్రాంతంలో)

టెహ్రాన్: హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా హత్యకు కారణమైన ఇజ్రాయిల్‌కు ఇరాన్ దీటుగా బదులిచ్చింది. ఇజ్రాయిల్‌ను వణికించేలా డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీనికి ప్రతిగా యూదు దురహంకార రాజ్యం దాడులకు మళ్లీ తెగబడినట్లైతే, మా తదుపరి రియాక్షన్ మరింత భీకరంగా ఉంటుందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్సు కార్ప్స్ (ఐఆర్‌జిసి) హెచ్చరించింది. టెల్ అవీవ్, పశ్చిమ జెరూసలెంలలో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు వార్తలొస్తున్నాయి. ఈ దాడుల్లో ఇద్దరు మాత్రమే గాయపడ్డారని, కొన్ని క్షిపణులను మార్గ మధ్యంలోనే అడ్డుకున్నామని ఇజ్రాయిల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఇరాన్ దాడుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు ఇజ్రాయిల్ చేసే యత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. పశ్చిమాసియా అంతటా అమెరికా తన బలగాలను పెద్దయెత్తున మోహరించింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను కూల్చివేయాలని బైడెన్ అమెరికన్ సైన్యాన్ని ఆదేశించారు. పశ్చిమాసియాలో ఘర్షణలు విస్తరిస్తుండడం పట్ల ఐరాస చీఫ్ ఆంటోని గుటెరస్ మంగళవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సైరన్ శబ్దం విన్నప్పుడు షెల్టర్లలో తలదాచుకోవాలని, తదుపరి నోటీసు వచ్చేవరకు ఎవరూ షెల్టర్లు లేదా ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఇజ్రాయిలీ సైన్యం తన పౌరులకు సూచించింది. మంగళవారం తెల్లవారు జామున ఇజ్రాయిల్ రక్షణ బలగాలు లెబనాన్‌పై భూ తల దాడులు మిగతా 5లో

వలంటీర్లను తీసుకునేందుకు ఆలోచిస్తాం

దీపావళికి ఉచిత గ్యాస్

కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు ప్రతిపాదనలు

'ప్రజావేదిక'లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

గ్రామ/వార్డు వలంటీర్లను తీసుకునేందుకు ఆలోచన చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని దీపావళి నుంచి అమలు చేస్తామన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడలో మంగళవారం జరిగిన ప్రజావేదిక సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. విమానంలో ఓర్వకల్లు విమానాశ్రయా నికి చేరుకున్న ఆయన అక్కడి నుండి హెలికాప్టర్‌లో పుచ్చకాయల మాడకు చేరుకున్నారు. తలారి గంగమ్మ, వెంకటేష్ ఇళ్లకు వెళ్లి వారికి పింఛను అందజేశారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో మాట్లాడుతూ డిసెంబర్‌లో డిఎస్‌సి నిర్వహిస్తామన్నారు. డిసెంబర్‌లోపు నైపుణ్య గణన చేస్తామని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పింఛను నాలుగు వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా ఎపి ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.12,508 కోట్ల పింఛన్లను ఇచ్చామని తెలిపారు. వంద రోజుల్లో చాలా కార్యక్రమాలు చేశామన్నారు. రాష్ట్రం కష్టాలు, ఇబ్బందులు, ఆర్థిక సంక్షోభం నుంచి మిగతా 5లో

జమ్ముకాశ్మీర్ తుది విడతలో 65.58 శాతం పోలింగ్

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో చివరిది అయిన మూడో విడత పోలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. ఏడు జిల్లాల్లోని 40 స్థానాలకు ఈ పోలింగ్ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఏడు గంటల సమయానికి 65.58 శాతం మంది ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. అత్యధికంగా నాలుగు అసెంబ్లీ స్థానాలున్న ఉధంపూర్ రీజియన్‌లో 72.91 శాతం పోలింగ్, అత్యల్పంగా బందిపొర రీజియన్‌లో 64.85 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. గత సెప్టెంబర్ 18న జరిగిన తొలి విడతలో 61 శాతం, అదే నెల 25న జరిగిన రెండో విడతలో 57.3 శాతం చొప్పున పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఇటీవల నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల్లో పోల్చితే అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం భారీగా పెరిగినట్లు పలు వార్తా సంస్థలు విశ్లేషించాయి. కాగా మూడు దశల పోలింగ్ ముగియడంతో ఈ నెల 8న ఓట్ల లెక్కింపు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెలువరించనున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇడి వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంట్రాక్ట్ కార్మికులు

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల కన్నెర్ర

- గేట్ పాస్‌లు పునరుద్ధరించాలని ఇడి ఆఫీసు ముట్టడి, కొనసాగుతున్న ఆందోళన
- నేడు ప్రాంతీయ లేబర్ కమిషనర్ (సెంట్రల్) వద్ద చర్చలు

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు కన్నెర్ర చేశారు. తమను విధుల నుండి తొలగించే యత్నాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో ఇడి వర్క్స్ భవనాన్ని మంగళవారం ముట్టడించారు. వీరి పోరాటానికి కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. రాత్రి 11 గంటల సమయంలో కూడా ఆందోళన కొనసాగుతోంది. ఇంతకాలం స్టీలు ప్లాంటు గేటు బయట వివిధ రకాల నిరసనలకు, ఆందోళనలకు పరిమితమైన కార్మికులు కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏమాత్రం మార్పు లేకపోవడంతో మంగళవారం ఇడి వర్క్స్ కార్యాలయం వద్దకు దూసుకువెళ్లారు. వేలాదిమంది నినాదాలు చేస్తూ ఒక్కసారిగా తీవ్ర స్థాయిలో నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

కార్మికులను చెదరగొట్టడానికి, ఇడి కార్యాలయం నుండి పంపివేయడానికి భద్రతా సిబ్బంది, పోలీసులు పలు దఫాలు ప్రయత్నం చేశారు. అయితే, కాంట్రాక్టు కార్మికులు ఏ మాత్రం వెనక్కి తగ్గకపోవడంతో పాటు వారి సంఖ్య మరింత పెరిగింది. మరోవైపు రెగ్యులర్ కార్మికులు, కార్మిక సంఘాల నేతలు కూడా అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మద్దతు తెలిపారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. కార్మికుల ఆందోళన ఉధృతం అవుతుండటంతో కార్మిక సంఘాల నేతలను అధికారులు చర్చలకు పిలిచారు. అయితే, కాంట్రాక్టు కార్మికులను ఒక్కరిని కూడా విధుల నుండి తొలగించకూడదని, ఉద్యోగ భద్రత కల్పించాలన్న కీలకమైన డిమాండ్లను పరిష్కరించడం తమ పరిధిలో లేదని అధికారులు చేతులెత్తేశారు. దీంతో కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకు మిగతా 7లో

'సిట్'కు బ్రేక్

5

- 3వ తేదీ తరువాతే తిరిగి నిర్ణయం : డిజిపి

ఎపికి వరద సాయం రూ.1,036 కోట్లు

- 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు రూ.5,858 కోట్లు విడుదల చేసిన కేంద్రం

7



పట్టభద్రుల నియోజక వర్గాల్లో ఓటర్లుగా నమోదు కండి

- మధ్యతరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉమ్మడి, కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు కార్యక్రమం సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6వరకు జరుగుతుందని మధ్యతరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ అజయ్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో వివిధ రంగాలకు చెందిన మధ్యతరగతి ఉద్యోగులందరూ ఓటర్లుగా వెంటనే నమోదు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని లేకుంటే ఓటు హక్కు ఉండదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, మెడికల్ అండ్ హెల్త్, బ్యాంక్, ఇన్సూరెన్స్, పోస్టల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ప్రభుత్వరంగ సంస్థల విభాగాల ఉద్యోగులు, గ్రాడ్యుయేట్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వెంటనే నివాసం ఉన్న నియోజకవర్గాల్లో వెంటనే ఓటరుగా నమోదు కావాలని పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ బోధనలు జాతికి మార్గదర్శకం

- గవర్నర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతిపిత మహాత్మాగాంధీ బోధనలు జాతికి మార్గదర్శకంగా నిలుస్తాయని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ 155వ జయంతి నేపథ్యంలో గవర్నర్ ప్రజలనుద్దేశించి మంగళవారం ఆయన విడుదల చేసిన సందేశంలో గాంధీ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా అహింసా దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. శాంతియుత ప్రతిఘటన, సామూహిక శాసనోల్లంఘన మార్గం ప్రపంచ వ్యాప్తంగా అనుసరించడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నాయకులకు ప్రేరణగా నిలిచిందని గవర్నర్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సత్యం, అహింస సూత్రాలకు మనల్ని మనం పునరంకితం చేసుకుంటున్నట్లు ప్రతిజ్ఞ చేద్దామని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

పురంధేశ్వరి వ్యాఖ్యలు సరికాదు

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి తప్పుపట్టడం సహేతుకం కాదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ వివాదంలో ఎటువంటి నిర్ధారణా లేకుండా ఎలా మాట్లాడతారని సిఎం చంద్రబాబును సుప్రీంకోర్టు ప్రశ్నించడాన్ని బిజెపి నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూ అంశంపై మాట్లాడే హక్కు సిఎం చంద్రబాబుకు ఉందని పురంధేశ్వరి చెప్పడం తగదన్నారు. కోర్టులపై టిడిపి కూటమి ప్రభుత్వానికి నమ్మకం లేదన్నారు. ఎటువంటి ఆధారాలూ లేకుండా చంద్రబాబు నాయుడు మాట్లాడారని ప్రపంచంలోని అన్ని మతాల వారు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయం కోర్టు కూడా అభిప్రాయపడిందన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగిన చంద్రబాబు తీరును కోర్టు తప్పుపడితే.. బిజెపి నాయకులు బాబును వెనుకేసుకురావడం తగదన్నారు.

రైల్వే ప్రయాణంలో ఐడెంటిటీ ప్రూఫ్ తప్పనిసరి

- దక్షిణ మధ్య రైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వేలో ప్రయాణించేందుకు టికెట్ రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులు ఇకపై రిజర్వేషన్ టికెట్‌తోపాటు ప్రయాణికునికి సంబంధించిన ఏదో ఒక ఐడెంటిటీ ప్రూఫ్ తప్పనిసరని దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిటిఇ అడిగినప్పుడు గుర్తింపు కార్డును చూపించకపోతే టికెట్ లేనట్లుగానే పరిగణించి జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ఒకరి టికెట్‌తో మరొకరు ప్రయాణించకుండా అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన 12 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకటి రైలులో ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు.

కదంతొక్కిన విద్యార్థి యువజన సంఘాలు

ఉక్కు పరిరక్షణ కోసం ఆందోళనలు, నిరసన దీక్షలు

సొంత గనులు కేటాయించాలని, ఉద్యోగుల బలవంతపు బదిలీలు ఆపాలని డిమాండ్

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం విద్యార్థి, యువజన సంఘాల నేతలు కదంతొక్కారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, ఉద్యోగుల బలవంతపు బదిలీలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు. ధర్నాలు, మానవహారాలు, నిరసన దీక్షలు చేపట్టారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరించబోమంటూనే వేలాది మంది కార్మికులను తొలగించాలని చూడడం దారుణమని, ఇంకా ప్రజలను మభ్య పెట్టాలని చూడటం అత్యంత దుర్మార్గమని తెలిపారు. ఆంధ్రుల ఆత్మబలిదానాలతో సాధించిన విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టకుంటే ఐక్య ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలను ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ ప్రారంభించి మాట్లాడుతూ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టి అమరుల త్యాగాలను బలి పెట్టాలని చూస్తోందని, దీనిని ఉధృత పోరాటం ద్వారా విద్యార్థులు, యువజనులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద దీక్ష శిబిరాన్ని జనసేన పార్టీ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సందర్శించి మద్దతు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయానికి తాము వ్యతిరేకమని, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కేంద్ర మంత్రితో మాట్లాడుతున్నారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని నందం గనిరాజు సెంటర్, కాకినాడ కలెక్టరేట్ వద్ద దీక్షలు చేపట్టారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల బదిలీలు, తొలగింపులు ఆపాలని పెద్ద ఎత్తున నినదించారు. దీక్షల్లో విద్యార్థి సంఘాల నాయకులతో పాటూ పలు ప్రజా, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. శ్రీకాకుళంలోని ఏడురోడ్ల కూడలి వద్ద రిలే నిరాహార దీక్షలను ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు ప్రారంభించారు. ప్రజానాట్యమండలి కళాకారులు చింతాడ రామచంద్రరావు, ఎస్.శ్రీనివాస్ గీతాలను ఆలపిస్తూ పోరాటానికి మద్దతు తెలిపారు. దీక్షలకు సిఐటియు, ఎఐటియుసి, వైఎస్ఆర్‌టియు, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు సంఘీబావం తెలిపారు.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ప్లకార్డులు పట్టుకుని దీక్షలో కూర్చొన్న నాయకులు

విజయనగరంలో కెఎల్‌పురం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన ప్రదర్శన చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించకుండా, ఉత్పత్తి జరగనీయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద మానవహారం నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. పార్వతీపురంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, అనంతరం ధర్నా చేశారు. ఆందోళనకు సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలకు సిపిఎం, సిఐటియు నాయకులు ప్రారంభించి మద్దతు తెలిపారు. కడపలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన దీక్షలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట దీక్షలనుద్దేశించి డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ప్రజలకు అందుబాటులో నిత్యావసరాల ధరలు

- రాయితీ కందిపప్పు, పంచదార పంపిణీలో మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

పేదలపై ధరల భారం పడకూడదని రాయితీపై కందిపప్పు, పంచదార పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలి మారిసుపేట అప్పలస్వామి గుడి సమీపం రేషన్ దుకాణంలో చౌక ధరలకు కందిపప్పు, పంచదార పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు రూ.163, కేజీ పంచదార రూ.53 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒక్కొక్క రేషన్ కార్డుదారుడికి కిలో కందిపప్పు రూ.67, అర కిలో పంచదార రూ.17కు అందిస్తున్నట్లు తెలిపారు. విపత్తు సమయంలో ప్రజలకు నిత్యవసరాలు అందించేలా టిడిపి కూటమి ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిందని, ఫలితంగానే ఇటీవల సంభవించిన వరదల సమయంలో బాధితులకు 25 కేజీల బియ్యం, లీటరు నూనె, కేజీ పంచదార, కందిపప్పు, రెండు కేజీల చొప్పున ఉల్లిపాయలు, ఆలుగడ్డలు అందించామని అన్నారు.

17 మంది మిలీషియా సభ్యుల లొంగుబాటు

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి జిల్లా)

నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ పెదబయలు ఏరియా కమిటీకి చెందిన 17 మంది మిలీషియా సభ్యులు మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్ధర్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దిరజ్ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ..

వీరు గిన్నెలకోట, లండులు, ఇంజరి ప్రాంతాల్లో అనేక కార్యకలాపాలకు పాల్పడ్డారని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు చేపట్టిన స్ఫూర్తి, ప్రేరణ, నిర్మాణ్ వంటి కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడం, పోలీసులు ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపుల పట్ల ఆకర్షితులై స్వచ్ఛందంగా లొంగిపోయారని వివరించారు. ముఖ్యంగా ఇటీవల లొంగిపోయిన 23 మంది సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులకు రూ.23 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, వారికి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను అందించడం కూడా ఈ మిలీషియా సభ్యులను లొంగిపోవడానికి ప్రేరేపించిందని తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలిపారు.

మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గానీ, బంధుమిత్రుల ద్వారాగానీ, తమ దగ్గరలోని పోలీసు స్టేషన్‌లోగానీ, లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ ఛార్జీల పెంపు సరికాదు

ప్రతిపాదనలు విరమించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో మంగళవారం నిరసన తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి కె నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించడం తగదన్నారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.8113 కోట్ల భారం మోపటానికి సిద్ధమైందని తెలిపారు.

గత ప్రభుత్వం ఇంధన సర్‌ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపిందన్నారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదేబాటలో పయనిస్తోందన్నారు. బిజెపి పాలనలో నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఇలాంటి పరిస్థితిలో విద్యుత్ భారాలు పెంచడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఈమని అప్పారావు, ఎన్.భావన్నారాయణ, ఎమ్.రవి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

అనస్తీషియా వైద్యుల రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్, మదన్మోహనరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

తిరుపతిలో సెప్టెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరిగిన అనస్తీషియా వైద్యుల సదస్సులో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ (తిరుపతి), ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మదన్మోహనరెడ్డి (తిరుపతి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నేషనల్ ఎలక్షన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్ తెలిపారు. కోశాధికారిగా ఎస్.ఎస్.యాదవ్ (తిరుపతి), ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ పి.దుర్గాప్రసాద్ (ఒంగోలు), వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ యర్రంశెట్టి అచ్యుత్ (కాకినాడ) స్టేట్ అకడమిక్ ఛైర్మన్‌గా డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎఫ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ఎస్‌సి.చక్రరావు, పూర్వ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలాబాబు, పూర్వ జిసి మెంబర్ డాక్టర్ కిరణ్, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆళ్ల ప్రశాంతి, ఐఎస్ఎ నేషనల్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ కె.ఆర్.ఎన్.ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో స్వాధీనం చేసిన ఆయుధాలపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

ఎన్నికల సమయంలో తాము పోలీసులకు స్వాధీనం చేసిన తమ ఆయుధాలను తిరిగి ఇప్పించాలని కోరుతూ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటీషన్లపై హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని మంగళవారం ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల14కి వాయిదా వేస్తూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో తమ పిస్టోల్, గన్, రివాల్వర్లను పోలీసులకు స్వాధీనం చేశామని, ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిని పోలీసులు ఇవ్వడం లేదని పిటిషన్ల తరపున న్యాయవాది విఆర్ఎన్ ప్రశాంత్ వాదించారు. దీనిపై ప్రభుత్వం న్యాయవాది కెఎం కృష్ణారెడ్డి స్పందిస్తూ పిటిషనర్ల నియోజకవర్గాల్లో సున్నిత పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకునే వారికి తిరిగి ఆయుధాలు ఇవ్వలేదని వివరించారు.

కన్నబిడ్డపై తండ్రి అఘాయిత్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కన్నకూతురుపై ఓ తండ్రి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. నార్త్ మోపూరు గ్రామానికి చెందిన గోడ వెంకటరమణయ్యకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మద్యం మత్తులో సోమవారం రాత్రి తన పెద్ద కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లికి అనుమానం వచ్చి కుమార్తెను నిలదీయడంతో జరిగిన అఘాయిత్యం గురించి తెలిసింది. వెంటనే పోలీసులకు తల్లి ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

గ్యారంటీలపై గోప్యత

- కొనసాగుతున్న గత ప్రభుత్వ విధానం
- ప్రభుత్వ తీరును ఆక్షేపిస్తున్న కాగ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కీలకమైన గ్యారంటీలపై గోప్యత ఇంకా కొనసాగుతూనే ఉంది. గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన ఈ విధానాన్ని తెలుగుదేశం ప్రభుత్వం కూడా కొనసాగిస్తుండటం చర్చనీయాంశమైంది. ప్రతి నెలా కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ కార్యాలయానికి అందించాల్సిన ఈ వివరాలు సక్రమంగా అందడం లేదు. ఇదే విషయాన్ని కాగ్ కూడా ప్రతి నెలా తన నివేదికల్లో ప్రస్తావిస్తూనే ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలకు ఆర్థిక అవసరాల నేపథ్యంలో రుణాలు తీసుకునేందుకు ప్రభుత్వం గ్యారంటీలను ఇచ్చే సంగతి తెలిసిందే. ఈ గ్యారంటీల మేరకే విత్త సంస్థలు రుణాలు మంజూరు చేస్తాయి. ఏ సంస్థకు ఎంత మేరకు గ్యారంటీలు ఇచ్చారన్న వివరాలను ప్రభుత్వం కూడా కాగ్‌కు సమర్పించాల్సి ఉంటుంది. నెల వారీ నివేదికలు, వార్షిక నివేదికల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన వివరాలను కాగ్ బహిరంగంగా ప్రకటిస్తుంది. అయితే, కొన్ని సంవత్సరాలుగా గ్యారంటీల వివరాలుకాగ్‌కు వెళ్లడం లేదు.

16 నెలలుగా అందని వివరాలు

గ్యారంటీల వివరాలు తమకు 16 నెలలుగా రావడం లేదని కాగ్ చెబుతోంది. గత ఏడాది ఆరంభం నుంచి రాలేదని కాగ్ నుంచి ఇటీవలే ఆర్థికశాఖకు ఒక లేఖ కూడా వచ్చింది. ఈ లేఖకు కూడా ఆర్థికశాఖ నుంచి స్పందన కనిపించలేదని సమాచారం. సంస్థల పేరుమీద తీసుకునే రుణాలను ఆ సంస్థల అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు వినియోగించడం వల్లనే ఆ గ్యారంటీల వివరాలను అధికారికంగా చెప్పలేకపోతున్నట్లు అధికారులు అంగీకరిస్తున్నారు.

రుణాలపైనా అదే గోప్యత

ఇదే సమయంలో నేరుగా ప్రభుత్వం తీసుకునే రుణాలపైన కూడా స్పష్టత లేదని అంటున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీలను తనఖాపెట్టి తీసుకునే బహిరంగ రుణాలతోపాటు, పథకాలకు, ఇతర సంస్థల అవసరాలకు తీసుకునే రుణాలు కూడా ఉంటాయి. ఇంధనశాఖ, పౌర సరఫరాల శాఖలు వంటివి నేరుగానే రుణాలు తీసుకుంటాయి. ఈ వివరాలు కూడా కాగ్ వద్దకు చేరడం లేదని సమాచారం.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పక్కన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, తదితరులు

కెఎల్‌యు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ) : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించే ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష -2025 పోస్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష, విద్యా విధానం, మెరిట్ విద్యార్థులకు ఇచ్చే రాయితీలు, స్కాలర్‌షిప్ విధానం గురించి యూనివర్సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ విద్యార్థులు ఇటీవల సాధించిన ప్రగతి, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అంశాల గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సారధివర్మ మాట్లాడుతూ.. యూనివర్సిటీ అందించే ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి మూడు విడతలుగా దేశవ్యాప్తంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి విడత ప్రవేశ పరీక్షను డిసెంబర్ ఆరు నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే అన్ని రకాల ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు ధీటుగా కెఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణలో యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ జగన్నాధరావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన లారీ, బస్సు

లారీని ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

- 40 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం లేకపోయినప్పటికీ 40 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి-2 డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు గుర్రంకొండ నుంచి మదనపల్లికి వస్తుండగా మార్గమధ్యంలో కురబలకోట మండలం అంగళ్లు సమీపాన సర్కారు తోపు వద్ద ఆర్‌టిసి బస్సు-లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, కండక్టర్ సహా 40 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అపస్మారక స్థితికి చేరుకున్న మదనపల్లి మండలం రెడ్డివారిపల్లెకు చెందిన రైతు సి.వెంకటసుబ్బయ్య, బస్సు డ్రైవర్ రామకృష్ణ, గుర్రంకొండ మండలం నడింకండ్రిగకు చెందిన రైతు గిరిబాబు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు, తిరుపతికి తరలించారు. బాధితులను మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్‌బాష, డిఎస్‌పి కొండయ్య నాయుడు పరామర్శించారు. బస్సును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

ఆర్తనాదాలతో అట్టుడికిన ఆస్పత్రి

మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో క్షతగాత్రుల ఆర్తనాదాలు, బంధువులు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మంచాలపై రక్త గాయాలతో ఉన్న ఆత్మీయులను పలకరించి.. 'ఎలా జరిగింది నాయనా...! ఏం కాలేదు కదా' అంటూ ఓదార్చి గుండెలకు హత్తుకోవడం చూపరులను కలచి వేసింది.

సర్దుబాటు ఛార్జీల భారం గత ప్రభుత్వానిదే

- ఎపి డిస్కమ్స్ వివరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిపాదిత విద్యుత్ ఛార్జీల సవరణలకు (సర్దుబాటు చార్జీలు), ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని, ఈ భారమంతా గత ప్రభుత్వం మోపిందేనని ఎపి డిస్కమ్స్ పేర్కొన్నాయి. ఈ మేరకు ఎపి డిస్కమ్స్ డివిజనల్ మేనేజరు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రతిపాదనలను 2022-23 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ సంస్థలు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి సమర్పించాయని తెలిపారు. విద్యుత్ చట్టం-2003 కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యుత్ కొనుగోలుపై అయ్యే అదనపు వ్యయంపై సర్దుబాట్లు ఉంటాయని వివరించారు. ఈ సర్దుబాట్లను వినియోగదారులపై మోపడానికి ముందు కమిషన్ సమీక్షించి ఆమోదిస్తుందని పేర్కొన్నారు.

నెలాఖరులోగా ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్ పూర్తి

- త్వరలో రెవెన్యూ సదస్సులు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల చివరి నాటికి ఫ్రీ హోల్డ్ భూములపై వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళగిరి సిసిఎల్‌ఎ కార్యాలయం నుంచి రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం ఆయన కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13,59,804 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని, ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 4,17,640 ఎకరాలను వెరిఫై చేశారని తెలిపారు. ఇందులో నిబంధనలకు విరుద్ధంగా 91,739 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో ఇప్పటి వరకు 25,230 ఎకరాలను రిజిస్టర్ చేయగా, అందులో నిబంధనలకు విరుద్ధంగా 4,245 ఎకరాలను రిజిస్టర్ చేసినట్లు తేలిందన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఫ్రీ హోల్డ్ చేసిన భూములపై న్యాయ సలహా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వచ్చి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దన్నారు. ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌డే నిర్వహించాల్సిందేనని, అధికారులంతా తప్పనిసరిగా ఆరోజు కార్యాలయాల్లో ఉండాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు.

పంట పొలాలకు మాత్రమే కాకుండా త్వరలో ఇళ్లు, ఇంటి స్థలాలకు కూడా జియో ట్యాగింగ్‌ను తీసుకొస్తామన్నారు. దీంతో భూముల యాజమాన్యపు హక్కులకు సంబంధించి వివాదాలు తగ్గుముఖం పట్టే అవకాశముందన్నారు. త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, ఏకకాలంలో రెవెన్యూ సదస్సులతోపాటు రీ సర్వేలో జరిగిన పొరపాట్లను కూడా సరిచేయాల్సి ఉందని అన్నారు.

పింఛను కోసం వచ్చి మహిళ మృతి

ప్రజాశక్తి - వేంపల్లె (కడప)

కడప జిల్లా వేంపల్లె మండలం పాములూరు గ్రామ సచివాలయ వద్ద సామాజిక పింఛను తీసుకున్న కొద్ది నిమిషాలకే మహిళ మృతి చెందారు. మృతురాలి బంధువుల కథనం మేరకు.. అమ్మగారిపల్లె గ్రామానికి చెందిన భోగపతి రాజ్యలక్ష్మి (49) వేంపల్లె రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త చనిపోవడంతో వితంతు పింఛనును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయం వద్ద పింఛను తీసుకుని బయటకు వచ్చిన తర్వాత తమ బంధువుల ద్విచక్రవాహనం ఎక్కుతుండగా ఒక్కసారిగా ఆమె కిందపడిపోయారు. అక్కడికక్కడే మరణించారు. గుండెపోటుతో మరణించినట్లు మృతురాలి బంధువులు తెలిపారు.

మున్సిపల్ కార్మికుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-రాయదుర్గం (అనంతపురం)

కొల్లారి (ఫైల్)

అనంతపురం జిల్లా రాయదుర్గం పురపాలక సంఘంలోని పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రాయదుర్గం మున్సిపల్ పారిశుధ్య విభాగంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిన కొల్లారి (43) గత పది సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఆయన గత ఆదివారం మధ్యాహ్నం నుంచి కనిపించలేదు. కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఎక్కడా కనిపించకపోవడంతో సోమవారం రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు గాలింపు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం రాయదుర్గం పట్టణ పొలిమేర గౌడ లేఅవుట్ జగనన్న కాలనీలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇంట్లో కొల్లారి మృతదేహం కనిపించింది. అక్కడికి కొంతదూరంలో ఆయన ద్విచక్ర వాహనం ఉంది. కుటుంబ సభ్యులు కొల్లారి మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేపట్టారు.కొల్లారి మున్సిపల్ పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహించడంతో పాటు లఘుచిత్రాలు నిర్మించేవారు. కొల్లారి సినీ క్రియేషన్స్ పేరుతో శివతో జాహ్నవి, నాగలి, వాట్ ఎవర్, బాతాకాని బాయ్స్, చిట్టి, చెల్లి వినవే మొదలైన లఘు చిత్రాలు తీశారు. మృతుని భార్య ఆరేళ్ల క్రితం మరణించారు. ఆయనకు ఒక కుమార్తె ఉంది.

మానవతావాది ఏచూరి

- సంస్మరణ సభలో వక్తలు
- విశాఖలో విగ్రహం ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే కొణతాల


సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

సైద్ధాంతిక విలువలకు కట్టుబడుతూనే ఇతర రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు నెరిపిన మంచి మానవతావాది సీతారాం ఏచూరి అని పలువురు వక్తలు కొనియాడారు. అనకాపల్లి విజయరెసిడెన్స్‌లో మంగళవారం సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.. యుపిఎ ప్రభుత్వంలో అనేక ప్రజానుకూల చట్టాలు రావడం వెనుక ఏచూరి కృషి ఉందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం, విశాఖ రైల్వేజోన్, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటాలకు సహకరించారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన జరిగితే తలెత్తే సమస్యల తీవ్రతను ఆనాడే వివరించారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడిన, ప్రజల కోసం నిరంతరం పనిచేసిన సీతారాం ఏచూరి విగ్రహాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా ఆయన విగ్రహం ఏర్పాటుచేసి సముచిత గౌరవం ఇస్తామన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రతిష్టాత్మకమైన రాజకీయ పాత్రను ఏచూరి నిర్వహించారని గుర్తుచేశారు. ప్రజల తరపున రాజ్యసభలో నిష్పక్షపాతంగా మాట్లాడేవారన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ఆమోదం తెలిపే ప్రసంగంలో సవరణలు చేసి ఆమోదింపజేసి పార్లమెంట్ చరిత్రలో నిలిచారని కొనియాడారు. సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ... భారత రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా చట్టసభలోనూ, బయట నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. రాష్ట్రాల హక్కులు, ఫెడరలిజంపై దాడి సందర్భాల్లో హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న, అనకాపల్లి బార్‌కౌన్సిల్ అధ్యక్షులు ఎంజెవిఎన్ కుమార్, ఎపి ఆదివాసీ సంఘం గౌరవ సలహాదారు పిఎస్ అజయ్‌కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి ఆనంద నిలయాన్ని శుభ్రం చేస్తున్న ఇఒ శ్యామలరావు

అక్టోబరు నాలుగు నుంచి 12 వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల వరకు ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణంతో పాటు తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. శుద్ధి అనంతరం శ్రీవారి దర్శనానికి యాత్రికులను అనుమతించారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం దృష్ట్యా అష్టదళ పాద పద్మారాధన, విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఈ సందర్భంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు మాట్లాడుతూ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా టిటిడిలోని అన్ని విభాగాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి ముందు వచ్చే మంగళవారం ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని ధర్నా

ప్రజాశక్తి-రాజాం (విజయనగరం జిల్లా)

ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేసి సమర్ధవంతంగా నడపాలని డిమాండ్ చేస్తూ విజయనగరం జిల్లా రాజాంలో భవన నిర్మాణ కార్మికులు మంగళవారం ఆందోళనకు దిగారు. తొలుత ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కార్మికశాఖ వరకు ర్యాలీ నిర్వహించారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు సమర్ధవంతంగా నడపాలని, ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అక్కడ జరిగిన ధర్నాలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నర్సింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇసుక కొరత, కరోనాతో పనుల్లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇసుక కష్టాలు నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. నవరత్నాల ముసుగులో వైసిపి ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులన్నీ దారి మళ్లించిందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వకపోగా వందలాది మంది కార్మికులకు క్లెయిమ్‌లు చెల్లించలేదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తామని ఎన్నికల్లో హామీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలుపై స్పష్టత లేదని తెలిపారు. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, రెన్యువల్స్ ప్రారంభించాలని, అర్హులకు పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ అధికారికి వినతి పత్రం అందజేశారు.

తిరుమలకు కాలినడకన పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రాయశ్చిత దీక్ష విరమించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళవారం తిరుపతికి వచ్చారు. అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కాలి నడకన తిరుమలకు చేరుకున్నారు. దారి మధ్యలో కొద్దిసేపు ఆగుతూ..విరామం తీసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు. తిరుమల పద్మావతి గెస్ట్‌హౌస్ వద్ద ఇఒ జె.శ్యామలరావు స్వాగతం పలికారు. రాత్రికి తిరుమలలో బస చేశారు. బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం 11.05 గంటలకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. బుధవారం రాత్రి తిరుమలలో బస చేస్తారు. అక్టోబర్ 3న సాయంత్రం 4.30 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతిలో జరగనున్న వారాహి సభ కార్యక్రమంలో పాల్గొని రాత్రి 8.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు.

కోర్టు వద్ద న్యాయవాదులతో మహిళా సంఘాల నేతలు

మహిళా సంఘాల నేతలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం మేఘాలయ హోటల్‌లో 2017లో నిర్వహించిన అందాల పోటీలను వ్యతిరేకిస్తూ ఐద్వా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, పిఒడబ్ల్యు, సిఎంఎస్ సంఘాలు ఆందోళన చేయడంతో అప్పట్లో ఆయా సంఘాలకు చెందిన 27 మంది మహిళా నేతలపై పోలీసులు నమోదు చేసిన కేసును మంగళవారం మూడవ అదనపు సివిల్ న్యాయమూర్తి జి.కార్తీక్ కొట్టివేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడారు. మహిళలను అసభ్యకరంగా చూపించడాన్ని ఖండించినందుకు తమపై ప్రభుత్వం కేసు పెట్టిందని, కానీ అందాల పోటీలను ఆపలేక పోయిందని, ఇది మహిళా లోకాన్ని అవమానపర్చడమేనన్నారు. మహిళా అభ్యుదయానికి ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. తమ తరఫున న్యాయం కోసం కృషి చేసిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి. ప్రభావతి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల, ఎమ్‌డి బేగం,బి. పరమేశ్వరి, సిహెచ్ నూకాలమ్మ, ప్రగతిశీల మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, సిఎంఎస్ జిల్లా అధ్యక్షులు డి.లలిత తదితరులతో మొత్తం 27 మంది మహిళలపై అప్పట్లో కేసు నమోదు చేశారు.

పోర్టు హాస్పిటల్‌ను పిపిపికి ఇవ్వొద్దంటూ రిలే దీక్ష

ప్రజాశక్తి- సీతమ్మధార (విశాఖపట్నం)

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

విశాఖపట్నం పోర్టు హాస్పిటల్‌ను పిపిపికి ఇవ్వొద్దంటూ సిఐటియు ఆధ్వర్యాన పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ వద్ద మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు వివిఎస్ పద్మనాభరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రస్తుతం 80 పడకలతో సమర్ధవంతంగా నడుస్తోందన్నారు. పోర్టు అండ్ డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, ఫుల్ కళాసీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు, సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి సేవలందిస్తోందన్నారు. అటువంటి హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో “మల్టీ డిసిప్లినరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్”గా 300 పడకలతో ప్రయివేటు వారికి ఇవ్వాలనే నిర్ణయం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని సిఐటియు వ్యతిరేకిస్తోందన్నారు. పోర్టుల్లో పిపిపి/బిఒటి విధానాలు విఫలమయ్యాయని గతంలో కాగ్ మొట్టికాయలు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మిక కుటుంబాలకు వైద్య ఖర్చులు తగ్గించాలన్న నెపంతో ప్రయివేట్ వారికి కట్టబెడతామన్న దుర్మార్గపు ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 'మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత- పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు' అన్నారు. పోర్టుల హాస్పిటల్స్ విషయమై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తెలుసుకొనే ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన ఐపిఎ మాట తప్పిందన్నారు. ఎపి హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పిందని గుర్తు చేశారు. పోర్టుకు ఈ ఏడాది రూ.386 కోట్లు లాభాలు వచ్చాయని, వేల కోట్ల రూపాయలు రిజర్వ్ ఫండ్స్ కూడా ఉన్నాయని పేర్కొన్నారు. వాటి నుంచి పోర్టు హాస్పిటల్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి రామలింగేశ్వరరావు, విడిఎల్‌బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జక్కన్న సత్యనారాయణ, వీర రాఘవులు, రిటైర్డ్ ఉద్యోగులు నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు అయ్యిందని మంగళవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతేడాది ఇదే నెల వసూళ్లతో పోల్చితే 6.5 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 2024లో ఇప్పటి వరకు జిఎస్‌టి వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.13 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో రూ.8.29 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో మొత్తం జిఎస్‌టి వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.10 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

రెండేళ్లలో మరో 25 ఔట్‌లెట్‌లు తెరుస్తాం

- ఐస్‌బర్గ్ సిఇఒ సుహాస్ బి శెట్టి వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

ఆర్గానిక్ ఐస్‌క్రీం బ్రాండ్ ఐస్‌బర్గ్ వచ్చే రెండేళ్లలో మరో 25 కొత్త ఔట్‌లెట్‌లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐస్‌బర్గ్ వ్యవస్థాపకులు, సిఇఒ సుహాస్ బి శెట్టి మాట్లాడుతూ.. అతి త్వరలోనే తమ 73 అవుట్‌లెట్‌ను నగరంలోని కావూరి హిల్స్‌లో ప్రారంభించనున్నామన్నారు. ఇందుకోసం రూ.70 లక్షలు వ్యయం చేస్తున్నామన్నారు. 2013లో నెల్లూరులో తొలుత 200 చదురపు అడుగుల విస్తీర్ణంలో తమ వ్యాపారం మొదలయ్యిందన్నారు. ప్రస్తుతం 64 ఫ్రాంచైజీ, 8 కంపెనీ సొంత అవుట్‌లెట్‌లను కలిగి ఉన్నామన్నారు. త్వరలోనే 9వ స్టోర్ జత కానుందన్నారు. కొత్త అవుట్‌లెట్‌ల కోసం రూ.11 కోట్ల పెట్టుబడులకు సిద్దంగా ఉన్నామన్నారు. 2025-26లో రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఫారం-జి (2వ సారి)
పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రీలో
నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేటింగ్ ఎఎస్ఇపిసి కొరకు
ఆసక్తి వ్యక్తీకరణ కోసం ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN మరియు CIN/ LLP నెంబరుతోసహా	మెసర్స్ నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ CIN:U45200TG2010PTC068516
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	ఇంటి నెం.6-3-1090/1/1, 3వ అంతస్తు, ఉమా హైదరాబాద్ హౌస్, రాజ్ భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082, తెలంగాణ.
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	http://www.naolininfra.com/
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మరియు దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరికరాలు సమకూర్చబడినవి
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	వర్తించదు- టెండర్లలో పాల్గొనడం ప్రాదిపతికన కార్పొరేట్ డేటార్ ప్రాజెక్టును చేపట్టును.
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం& విలువ	అందుబాటులోవున్న తాజా ఆడిట్‌చేసిన ఫైనాన్షియల్స్ ప్రకారంటర్నోవర్ ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు రూ.168.07 కోట్లు, ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వర్తించదు
7.	ఉదోగ్యులు/ కార్మికుల సంఖ్య	నిల్
8.	రెండు సంవత్సరాల అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా తదుపరి వివరాలు, రుణదాతల జాబితా యుఆర్ఎల్ వద్ద లభించును.	ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు తాజా ఆడిట్‌చేసిన వివరాలు అందుబాటులో ఉన్నవి దీనికోసం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను దిగువ ఇ-మెయిల్ వద్ద నుంచి పొందవచ్చును. cirp.naolin@gmailcom.
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత యుఆర్ఎల్ వద్ద లభించును	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు ఇ-మెయిల్ పంపించుట ద్వారా పొందవచ్చును. cirp.naolin@gmail.com.
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	17-10-2024
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	27-10-2024
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	01-11-2024
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	11-11-2024
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరాండం, ఎవల్యూయేషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	16-11-2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	16-12-2024
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.naolin@gmail.com

మలిగి మధుసూధన రెడ్డి,
రిజల్యూషన్ ప్రొఫెషనల్,
నయోలిన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
Regn. No. IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427
AFA: AA1/11427/02/291024/106193,
valid up to 29-10-2024
చిరునామా: ఎన్ఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్, క్రీమ్ స్టోన్ పక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.
Email: cirp.naolin@gmail.com

తేది : 02-10-2024
ప్రదేశం: హైదరాబాద్

టెక్నికల్ ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు (విజయవాడ)

జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు బహుమతులు సాధించారు. గత నెల 28 తేదీన విజయవాడ ఆంధ్ర లయోల కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులను గుడ్లవల్లేరు ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ రాజశేఖర్ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ క్విజ్‌లో ఇసిఇ విభాగం విద్యార్థులు కె రాజు, ఐ నరేంద్రరెడ్డిలకు ద్వితీయ బహుమతి, సిహెచ్ జగదీశ్‌కుమార్, ఎ సాయిశర్వన్‌లకు తృతీయ బహుమతి, మెకానికల్ విద్యార్థులు డి మణికంఠ, జి శ్యాంకిషోర్, ఐ ఎన్ గోపాల్, సిహెచ్ జగదీశ్వర్‌లకు ద్వితీయ బహుమతి, ఎఐఎంఎల్ విద్యార్థులు కె నిర్మల, కె గణేష్ నాయక్ ద్వితీయ బహుమతులు సాధించారని తెలిపారు. పోస్టర్ ప్రెసెంటేషన్‌లో ఆర్ విష్ణు వర్ధన్, ఎం శ్యాం ద్వితీయ స్థానాలు, ఎస్‌కె శ్రీ, బి పవన్ తృతీయ స్థానాలు లభించాయన్నారు. స్టూడెంట్ అటెండన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే అంశంపై కంప్యూటర్ విద్యార్థులు కెవి రామాంజనేయులు, ఎంఎల్ ప్రశాంత్ ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రత్యేక శిక్షణ అందించిన ఆయా విభాగాధిపతులను యాజమాన్య సభ్యులు ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు వల్లూరుపల్లి, సెక్రటరీ, కరస్పాండెంట్ సత్యనారాయణరావు వల్లూరుపల్లి, కో సెక్రటరీ, కరస్పాండెంట్ రామకృష్ణ వల్లూరుపల్లి, ఎక్సిక్యూటివ్ మెంటర్ రామాంజనేయులు, అకడమిక్ కోఆర్డినేటర్ సత్యనారాయణ అభినందించారు.

సామ్‌సంగ్ ఎఐ ఫీచర్లు ఉచితం కాదు..!

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇటీవల తన గెలాక్సీ ఫోన్లలో ఎఐ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. అయితే వీటిని కొద్ది కాలమే ఉచితంగా అందిస్తామని.. ఆ తర్వాత నగదు వసూలు చేస్తామని ఆ కంపెనీ తెలిపింది. వచ్చే ఏడాది నుంచే ఇది అమల్లోకి రానుందని వెల్లడించింది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్లలో తొలుత ఎఐ ఫీచర్లను జోడించింది. 2025 చివరి నుంచి కొన్ని ఎఐ ఫీచర్లకు ఫీజు ఉంటుందని తాజాగా స్పష్టం చేసింది.

ఆదిత్యునికి కిరణ స్పర్శ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

మూలవిరాట్టును తాకిన సూర్య కిరణాలు

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యుని మూలవిరాట్టును సూర్యకిరణాలు మంగళవారం తాకాయి. మూడు నిమిషాల పైబడి పాదాల నుంచి శిరస్సు వరకు భానుని కిరణాలు స్పృశించాయి. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు యాత్రికులు ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.

వేకువజామున నాలుగు గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు.

ఆకాశంలో మబ్బులేకపోవడంతో ఉదయం 6.20 గంటల సమయంలో బంగారు రంగులో లేలేత కిరణాలు స్వామి మూలవిరాట్టుపై ప్రకాశించడాన్ని కళ్లార్పకుండా చూశారు. ఆలయ గోపురం నుంచి గర్భగుడిలోని స్వామివారి మూలవిరాట్టుకు మధ్య 350 అడుగుల దూరం ఉంటుంది. ఆలయ ప్రాకారాలు, మండపం, ధ్వజస్తంభాన్ని దాటుకొని సూర్య కిరణాలు స్వామి వారి విగ్రహాన్ని తాకాయి. ఏటా దక్షిణాయనం, ఉత్తరాయణం మార్పుల్లో భాగంగా అక్టోబరు 1, 2 మార్చి 9, 10 తేదీల్లో ఆదిత్యున్ని సూర్యకిరణాలు స్పృశిస్తుంటాయి.

ఏడాదిలో రెండు లక్షలు పెరిగిన విక్రేతలు

- అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

గడిచిన ఏడాది కాలంలో దేశ వ్యాప్తంగా తమ వేదికలో కొత్తగా రెండు లక్షల మంది విక్రేతలు పెరిగారని అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భాట్నగర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతేడాది 14 లక్షల మంది విక్రేతాలు ఉండగా.. ఈ ఏడాది 16 లక్షలకు చేరారని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 55వేల మంది అమ్మకందారులు ఉన్నారన్నారు. అన్ని కేటగిరీలపై విక్రయ ఫీజులను 3-12 శాతం వరకు తగ్గించామన్నారు. అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌లో అదే రోజు 10 లక్షల ఉత్పత్తులను, తర్వాత రోజు 40 లక్షల ఉత్పత్తులను డెలివరీ చేస్తున్నామన్నారు. ఈ సేల్‌కు విశేష స్పందన లభిస్తుందన్నారు.

N.A.M.ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్

బహిరంగ ప్రకటన

తేది.03 అక్టోబర్, 2024 00:00 గంటల నుండి వర్తించు తుమ్మలచెరువు టోల్ ప్లాజా (కి.మీ.110+200) వద్ద టోల్ రుసుము సవరణపై పబ్లిక్ నోటిఫికేషన్.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తేది.23.07.2010నాటి రాయితీ ఒప్పందానికి అనుగుణంగా,లేఖ సంఖ్య: 10012024/F-88/GM/ DCE-1/DEE5/AEE24/NAM (PPP)/Toll/2023-24, తేదీ.30.09.2024 ఆధారంగా చీఫ్ ఇంజనీర్ (ఆర్&బి), ఎస్‌హెచ్& మేనేజింగ్ డైరెక్టర్, ఏపిఆర్‌డిసి, 5వఅంతస్తు, (ఆర్&బి) హెచ్‌ఓడి కాంప్లెక్స్, లబ్బీపేట, ఎంజి రోడ్, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ ద్వారా మోదించిన టోల్ రుసుము మరియు నెం.21, తేదీ.20.01.2014 ఆధారంగా గెజిట్‌లో ఫీజు నోటిఫికేషన్ ప్రచురణను అనుసరించి, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, తుమ్మల చెరువు గ్రామానికి సమీపంలో ఉన్న తుమ్మలచెరువు టోల్ ప్లాజా కిమీ 110+ 200 వద్ద ఉన్న తుమ్మలచెరువు టోల్ ప్లాజా కోసం 69.660 కిలోమీటర్ల నాలుగు లేన్‌లు, రాష్ట్ర రహదారి-2 కి సంబంధించి 03 అక్టోబర్, 2024న 00.00గంటల వినియోగానికి యూజర్ ఫీజు రేట్లు దిగువ ధరల వద్ద సవరించబడ్డాయి.

వాహనం రకం	తుమ్మలచెరువు టోల్ ప్లాజా		
	ఒకసారి ప్రయాణం(రూ.)	రోజువారీ పాస్ (రూ.)	నెలవారీ పాస్ (రూ.)
కారు/ జీప్/వ్యాన్	76	114	2287
లైట్ కమర్షియల్ వెహికల్ / మినీబస్	152	229	4573
బస్సు/ ట్రక్	305	457	9147
మల్టీ యాక్సెల్ వెహికల్ / హెవీ కన్‌స్ట్రక్షన్ వెహికల్	762	1143	2286

1) స్థానిక వాహనాలకు రాయితీలు (ప్లాజా లొకేషన్ నుండి 20కి.మీ.ల పరిధిలోకి వస్తాయి):

ఎ) కారు/జీప్/వ్యాన్ (వాణిజ్య ప్రయోజనం): ప్లాజా ప్రదేశం నుండి 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలు/పట్టణాలు/నగరాల నివాసితులకు రూ.390/- ఛార్జీతో నెలవారీ పాస్ అందించబడుతుంది. వాణిజ్య ప్రయోజనం కాకుండా ఇతర కార్లకు పూర్తిగా మినహాయింపు వుంటుంది.

బి) ఎల్‌సివి /ట్రక్: 20 కి.మీ లోపల అనగా వాహనం యొక్క తిరుగు వివరాలను స్పష్టంగా పేర్కొంటూ, మొదలు మరియు గమ్యస్థానానికి సంబంధించిన వస్తువుల చలాన్ చెల్లించిన రుజువును సమర్పించిన తర్వాత రాయితీ రుసుము స్థానిక రవాణా ఆపరేటర్ల నుండి చార్జ్ చేయబడుతుంది. అటువంటి రవాణాకు రుసుము ప్రతి ప్రవేశానికి ట్రక్కులకు రూ.65/- మరియు ప్రతి ప్రవేశానికి లైట్ కమర్షియల్ వాహనాలకు రూ.40/- ఉంటుంది.

2) నెం.21, తేది.20.01.2014నాటి గెజిట్‌లో పేర్కొన్న విధంగా వాహనాలకు మినహాయింపు ఉంటుంది.

3) ఓవర్‌లోడ్ వాహనాలకు అదనపు రుసుము:

అటువంటి చట్టాలలో నిర్దేశించబడిన అనుమతించదగిన పరిమితికి మించి లోడ్‌చేయబడిన వాహనాన్ని డ్రైవింగ్ చేసే ఏ వ్యక్తి అయినా వర్తించే చట్టాల క్రింద కలిగించే బాధ్యతకు పక్షపాతం లేకుండా, రాయితీదారు తన నిర్దేశించిన ప్రకారం అదనపు రుసుమును (“అదనపు రుసుము”) తిరిగి పొందవచ్చు అటువంటి ఉపయోగం ద్వారా ప్రాజెక్ట్ హైవేకి కారణమైన క్షీణతకు బదులుగా. అదనపు రుసుము మించకూడదు.

ఎ) సదరు వాహనం యొక్క ఓవర్‌లోడింగ్ అనుమతించదగిన లోడ్‌లో 10% (పది శాతం) కంటే ఎక్కువ అయితే దానిలో 20% (ఇరవై శాతం) కంటే ఎక్కువ లేకపోతే రుసుములో 50% (యాభై శాతం) మరియు

బి) సదరు ఓవర్‌లోడింగ్ అనుమతించదగిన లోడ్‌లో 20% మించి ఉంటే ఫీజులో 100% (వంద శాతం).

అత్యవసర సేవల నిమిత్తం సంప్రదించు ఫోన్ నెంబరు +91 9121282530 (తుమ్మల చెరువు టోల్ ప్లాజా)

రిజిస్టర్డు ఆఫీసు: బి-376, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, నిర్మాణ్ విహార్, న్యూ ఢిల్లీ - 110092

సంపాదకీయం

పెను విపత్తులో పశ్చిమాసియా

అమెరికా అండ చూసుకుని ఇష్టానుసారంగా చెలరేగుతున్న యూదు దురహంకార ఇజ్రాయిల్ నేడు పశ్చిమాసియాకు పెను విపత్తుగా మారింది. గాజా, వెస్ట్‌బ్యాంక్‌లపై క్రూరమైన దాడులు చేస్తూ అమాయక పౌరులను పెద్దయెత్తున ఊచకోత కోస్తున్న యుద్ధోన్మాది నెతన్యాహు ఇప్పుడు లెబనాన్‌పై తెగబడ్డాడు. ఈ ప్రాంతంలో ఇరాన్‌కు మిత్రులుగా వున్న హిజ్బుల్లాలు, హౌతీలపైన ఏకపక్షంగా దాడులు చేయడం ద్వారా ఆ దేశాన్ని యుద్ధంలోకి లాగాలని, తద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని అమెరికా, దాని తైనాతీల దుష్ట పన్నాగం. పాలస్తీనా భూభాగాలను చాలా వరకు కబళించిన ఇజ్రాయిల్ ఇప్పుడు పశ్చిమాసియాలోని ఇతర దేశాల భూభాగాలను కూడా ఆక్రమించుకోవాలని చూస్తోంది. గాజా నుంచి లెబనాన్‌కు, అటు నుంచి ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరింపజేయడం ద్వారా గ్రేటర్ ఇజ్రాయిల్‌తో బాటు ఈ ప్రాంతంలో తన భౌగోళిక రాజకీయ వ్యూహాన్ని నెరవేర్చుకోవచ్చున్నది అమెరికా పన్నాగం. అవినీతి, కుంభకోణాల్లో పీకల్లోతున కూరుకుపోయిన నెతన్యాహు తన పదవిని కాపాడుకోవడానికి యుద్ధాన్ని ఒక సాధనంగా వాడుకుంటున్నాడు. ఇందుకు లెబనాన్‌ను రెండో యుద్ధ ప్రయోగశాలగా చేసుకున్నాడు. పేజర్లు, వాకీటాకీలను బాంబులుగా చేసుకుని గత వారం ఉగ్రదాడికి తెగబడ్డాడు. ఈ వారం రోజుల్లో పిల్లలు, మహిళలతో సహా 550 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నాడు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. అంతకుముందు ఇరాన్ అధ్యక్షుడు విమాన ప్రమాదంలో మరణించడం వెనుక ఇజ్రాయిల్ హస్తం ఉన్నట్లు అనుమానాలున్నాయి. కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హమాస్ నేత హనియే హత్య, ఇరాన్ మిత్రులుగా ఉన్న సంస్థలపైన, వ్యక్తులను టార్గెట్‌గా చేసుకుని దాడులు చేసి చంపడం ఇవన్నీ ఇరాన్‌ను కవ్వించే చర్యలే. అయినా, ఇరాన్ రెచ్చిపోకుండా సంయమనం పాటిస్తోంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మద్దతుతో దురాగతాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలని ఐరాస భద్రతామండలిని కోరింది.

ఈ ప్రపంచ సంస్థ వార్షిక సదస్సులో నెతన్యాహు మరింత బరితెగించి, యుద్ధాన్ని మరింత విస్తరింపజేస్తానంటూ హూంకరించాడు. ఆ తరువాత కొద్దిసేపటికే హిజ్బుల్లాలకు పట్టు ఉన్న దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం భీకర వైమానిక దాడులకు దిగింది. తాజాగా భూతల దాడులకు సైతం తెగబడింది. ఏడాది క్రితం తుమ్మితే ఊడే ముక్కులా ఉన్న ఇజ్రాయిల్‌లోని నెతన్యాహు సంకీర్ణ ప్రభుత్వం... పాలస్తీనా పౌరులపై దాష్టీకాలను, నిర్బంధాన్ని మరింత పెంచడం ద్వారా హమాస్ దాడులు చేయడానికి పరోక్షంగా పురికొల్పింది. హమాస్ దాడిని సాకుగా చూపి 40 వేల మందికిపైగా అమాయకులైన పాలస్తీనా పౌరులను ఊచకోత కోసింది. ఆకలి, వ్యాధులతో... దాదాపు రెండు లక్షల మంది మరణానికి పరోక్షంగా కారణమైంది.

పాలస్తీనా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు యత్నించకుండా దాడులు, అణచివేత ద్వారా పరిష్కరించుకోవాలని చూడడం అవివేకం. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్లపాటు యుద్ధం చేసి చివరికి ఏమీ చేయలేక అక్కడి నుంచి అవమానకరమైన రీతిలో అమెరికా నిష్క్రమించిన వైనం అందరికీ ఎరుకే. వియత్నాంలో అమెరికా చావు దెబ్బ తిన్న అనుభవం ఎవరూ విస్మరించరానిది. ఇప్పుడు ఇజ్రాయిల్‌ను పాలస్తీనాపై ఎగదోసి పశ్చిమాసియాలో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అగ్ర రాజ్యం వేస్తున్న ఎత్తులు అరబ్బు దేశ ప్రజలు తిప్పికొట్టక మానరు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పచ్చిమితవాది డొనాల్డ్ ట్రంప్ బాహాటంగానే నెతన్యాహు తరపున వకాల్తా పుచ్చుకుంటుంటే, మరో అభ్యర్థి కమలా హారిస్ మౌనంగా మద్దతు తెలియజేస్తున్నారు. ఒక సార్వభౌమాధికార దేశంపై ఇజ్రాయిల్ దాడి చేస్తే దీనిని ఖండించాల్సిన భారత ప్రధాని నరేంద్ర మోడీ దీనికి భిన్నంగా నెతన్యాహుకు మద్దతుగా మాట్లాడడం దారుణం. ఈ స్థితిలో శాంతి, సంఘీభావ ఉద్యమాలే ఇజ్రాయిల్ దూకుడుకు అడ్డుకట్ట వేయగలిగే అత్యుత్తమ మార్గం. భారత్‌లో వామపక్షాలు అక్టోబరు 7న దేశ వ్యాపితంగా పాలస్తీనా సంఘీభావ దినం పాటించాలని పిలుపునిచ్చాయి. ప్రపంచ వ్యాపితంగా కూడా కార్మిక సంఘాలు సంఘీభావ ఉద్యమాలకు పిలుపునిచ్చాయి. ఈ సంఘీభావ ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలి.

మహనీయుల మాట



మేము శాంతిని, శాంతియుత అభివృద్ధిని నమ్ముతున్నాము. కేవలం మా కోసం మాత్రమే కాదు. ప్రపంచం కోసం కూడా.
- లాల్ బహదూర్ శాస్త్రి,
భారత పూర్వ ప్రధాని.
జననం : 2.10.1904
మరణం : 11.1.1966

మతోన్మాదాన్ని ఎదిరించిన మహాత్ముడు

సందర్భం



నేడు గాంధీజీ 155వ జయంతి

వి. రాంభూపాల్

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి. 125 సంవత్సరాల క్రితం నవ యవ్వనంలో రాజకీయాల్లోకి ప్రవేశించి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సాధనలో జాతిపితగా ప్రజల మన్ననలు పొంది, మతోన్మాద శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరజీవి గాంధీ. ఆయన జీవితం స్థూలంగా ఒకవైపు దేశ సంపదను లూటీ చేసిన పరాయి పాలనపై, మరోవైపు ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చుపెట్టే మతోన్మాదంపై పోరాడటంలో సాగింది. స్వాతంత్ర్యం వస్తే ఈ రెండు ప్రమాదాల నుండి దేశ ప్రజలను కాపాడుకోగలమని ఆయన నమ్మాడు. అందుకోసం అహర్నిశలు శ్రమించాడు. గాంధీ కాలం నాటి ఆ రెండు ప్రమాదాలు ఈనాటికీ దేశ ప్రజలను మరింత తీవ్రంగా వెంటాడుతున్నాయి. ఆ రోజుల్లోలాగా సామ్రాజ్యవాదం నేడు ప్రత్యక్షంగా పాలించకపోవచ్చుకానీ, వారి విధానాల ఆదేశాలే (షరతులు) దేశ ఆర్థిక విధానాలుగా అమలవుతున్నాయి. అవి రాష్ట్రాలకు, మున్సిపాలిటీలకు, చివరకు పంచాయతీల వరకు విస్తరించాయి. సామ్రాజ్యవాద కంపెనీలతో దేశీయ కార్పొరేట్ కంపెనీలు మిలాఖత్ అయి గాంధీ కాలం నాటిలాగే దేశ సంపదను, సహజ వనరులను లూటీ చేస్తున్నాయి. అర్థిక అంతరాలను, సామాజిక వివక్షలను పెంచుతున్నాయి. దేశాభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కుతున్నాయి. దేశ ప్రజల ఐక్యతను చీల్చి, సామ్రాజ్యవాదానికి తోడ్పడిన నాటి మతోన్మాద శక్తులు నేడు దేశ పాలకులుగా అవతరించి, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయి. గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు అర్పించే నివాళి ఒక తంతులాగా, యథాలాపంగా జరగరాదు. ఆయన ఎదిరించిన సామ్రాజ్యవాదం, మతోన్మాద వ్యతిరేక లక్ష్యాల దీక్షా దినంగా జరగాలి.

గాంధీ- జీవితం

గుజరాత్ లోని కథియవార్ సంస్థానంలోని పోర్‌బందర్‌లో 1869 అక్టోబర్ 2న కరంచంద్ గాంధీ, పుతిలీభాయి దంపతులకు గాంధీ జన్మించాడు. ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లి, న్యాయశాస్త్రం పూర్తయిన తర్వాత ఒక కేసు విషయమై దక్షిణాఫ్రికా వెళ్లి అక్కడి జాతి వివక్షపై సత్యాగ్రహం చేసి, భారత రాజకీయాల్లోకి ప్రవేశించాడు. గుజరాత్‌కు చెందిన దాదా అబ్దుల్లా దక్షిణాఫ్రికాలో వ్యాపారం చేసేవాడు. ఆయనకు అక్కడ వ్యాపార సమస్య వచ్చి కోర్టులో వ్యాజ్యం వేశాడు. ఈ కేసు వాదించడానికి యువ న్యాయవాది, అందునా విదేశాల్లో చదివిన గాంధీని సంవత్సరం కాంట్రాక్ట్ కుదుర్చుకున్నాడు. ఆ రకంగా గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్లాల్సి వచ్చింది. అదే ఆయన జీవిత గమ్యాన్ని మార్చివేసింది. 1915లో భారతదేశానికి తిరిగి వచ్చిన వెంటనే జాతీయోద్యమంలో చేరలేదు. దేశ పరిస్థితులను, జాతీయ కాంగ్రెసు కార్యకలాపాలను పరిశీలించాడు. 1917-18 మధ్య కాలంలో మూడు ముఖ్యమైన ఆందోళనలను నిర్వహించాడు. అందులో రెండు రైతాంగ సమస్యల మీద, ఒకటి కార్మిక సమస్యల మీద. బీహార్‌లోని చంపారన్‌లో బలవంతంగా బ్రిటిష్ అధికారులు రైతుల చేత నీలిమందు పండించేలా చేసుకున్న ఒప్పందంపై ఆయన ఆందోళన చేసి విజయం సాధించాడు. ఆ తర్వాత గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో ప్లేగు వ్యాధి వ్యాపించి ప్రభుత్వానికి శిస్తులు కట్టలేక రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆందోళన చేసి పన్నులు తగ్గించాడు. ఈ రెండూ బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక రైతాంగ ఉద్యమాలు. మూడోది, గుజరాత్‌లోని అలహాబాద్ మిల్లు కార్మికుల సమస్య. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో భారత పెట్టుబడిదారుల పరిశ్రమల ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్ వల్ల అదనపు పని చేయించుకోవడానికి కార్మికులకు కూలీలు పెంచారు. యుద్ధం ముగిసిన వెంటనే పెరిగిన వేతనాలను స్వదేశీ పెట్టుబడిదారులు తగ్గించివేశారు. దీనిపై కార్మికులు ఆందోళన చేబట్టారు. యజమానులకు, కార్మికులకు గాంధీ మధ్యవర్తిత్వం నడిపినా ఫలించలేదు. దీంతో కార్మికులను సమ్మె చేయమని పిలుపునిచ్చాడు. సమ్మెకు మద్దతుగా దేశంలో మొదటి సత్యాగ్రహ దీక్ష చేపట్టాడు. ఈ మూడు ఉద్యమాల తర్వాత జాతీయ కాంగ్రెస్‌లో చేరి 1921 సెప్టెంబర్ 21న తన వేషధారణ మార్చుకున్నాడు. దీనిపై తొలి రోజుల్లో అనేక అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్నా చివరి శ్వాస విడిచేవరకు అదే వేషధారణతో జీవించాడు.

గాంధీ-మతం

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆయన చేసిన ఉద్యమాలను మరో సందర్భంలో చర్చిద్దాం. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాదానికి వ్యతిరేకంగా ఆయన చేసిన కృషిని స్మరించుకోవడం నేటి తక్షణావసరం. మన రాష్ట్ర రాజకీయాలు గత కొన్ని వారాల క్రితం తిరుపతి లడ్డుతో ప్రారంభమై, మత సామరస్యాన్ని దెబ్బ తీసేవిధంగా మారుతున్నాయి. పాలక ప్రతిపక్ష పార్టీల ప్రకటనలు రాష్ట్ర లౌకిక, ప్రజాస్వామిక శక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి, మతోన్మాద శక్తులకు కొత్త ఊపిరి పోసేవిధంగా వున్నాయి. ఈ సందర్భంలో గాంధీజీ మతం పట్ల అనుసరించిన వైఖరిని స్మరించుకోవడం అవసరం. 'మతం' అనే పదాన్ని రెండు అర్థాలలో వాడినట్లు ఆయన జీవిత ఆచరణ తెలుపుతుంది. ఒకటి, పైకి కనిపించే హిందూ మతం, ముస్లిం మతం, క్రిస్టియన్ మతం ఇలా అనేక మతాల ఆచారాలు. రెండు, మతం అంటే దైవంలో, సత్యంలో, ధర్మంలో విశ్వాసం కలిగివుండటం. ఈ రెండో అర్థంలో మతమనేది ఏ ఒక్క మతానికి పరిమితమైంది కాదు, సర్వ మతాల సారం. అంటే మనిషి జీవిత నైతిక నియమావళి. ఈ నైతిక విలువలు అన్ని మతాలలోనూ ఒకే విధంగా వున్నాయని ఆయన చెప్పాడు. దేశవ్యాప్తంగా పర్యటించే క్రమంలో, భారత ప్రజల మధ్య వున్న మతాతీత సంబంధాన్ని గమనించడం పెరిగే కొద్దీ మతం పట్ల తన అభిప్రాయాలను మరింత లౌకికంగా మలచుకున్నాడు. మొదట్లో ఆయన చెప్పిన 'దైవమే సత్యం' అనే అభిప్రాయాన్ని 'సత్యమే దైవం' అని మార్చుకోవడం ఇందులో భాగమే. "నిజమైన మతం, నిజమైన నైతికత ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి వున్నాయి. నేలలో నాటిన విత్తనానికి నీరు ఎంత అవసరమో మతానికి నైతికత అంత అవసరం" అని గాంధీ బోధించాడు. నైతికత అంటే ఏమిటో ఆయన రవీంద్రనాథ్ టాగూర్‌కు 24-11-2021న రాసిన లేఖలో ఇలా వివరించారు. "అసత్యం, క్రూరత్వం, విద్వేషం, ఆపుకోలేని ఉద్రేకం వున్నవాడు నైతికత కోల్పోయిన వాడవుతాడు. వాడికి మతం గురించి ఉచ్ఛరించే హక్కు లేదు" అదే లేఖలో "మన కోరికలు, ఉద్దేశాలను...స్వార్థం, నిస్వార్థం అనే రెండు రకాలుగా విభజించవచ్చు. స్వార్థపూరిత కోరికలన్నీ అనైతికమైనవి. అత్యున్నత నైతికత అంటే ఏమిటంటే మానవాళి మేలు కోసం నిరంతరం కృషి చేయడమే' అన్నాడు.

గాంధీ బోధించిన నైతికత నేటి పాలక వర్గ రాజకీయ నాయకుల్లో లోపించింది. అందుకే వారు అబద్ధాలమీద, విద్వేషంమీద ఆధారపడి మానవాళికి విరుద్ధమైన స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారు. వ్యక్తిగత విశ్వాసంగా ఉండాల్సిన మతాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం ఎలా వక్రీకరిస్తారో ఆయన ఆనాడే ప్రజలను హెచ్చరించాడు. "మతం అనే చెట్టుకు ఒకే మొదలు ఉంటుంది. అయితే ఆ మొదలుకు అనేక కొమ్మలు ఉన్నాయి... కానీ అది మానవ సమాజం మీదగా వెళ్తున్నప్పుడు అసహ్యంగా మారుతుంది" అన్నాడు. వేషాలనుబట్టి, ఉచ్చరించే మాటలనుబట్టి మత విశ్వాసి అని అనుకోలేమని, వారు ఆచరించే మార్గం ప్రజా సంక్షేమానికి ప్రమాదమా, దోహదమా అనే వాటిని బట్టి నిర్ణయించాలన్నాడు. ప్రజలందరూ కలిసి జీవిస్తున్నప్పుడు వారి సమస్యలు ఉమ్మడిగానే ఉంటాయి. మతాన్ని బట్టి సామాజిక సమస్యలు ఉండవు" అంటూ "మత కారణాలతో మనుషులను మనషుల నుంచి వేరు చేయడం పూర్తిగా తప్పు. రెవెన్యూ, పారిశుధ్యం, పోలీసు, న్యాయం లేదా ప్రజా ప్రయోజనాలపరంగా ప్రజల మధ్య ఏం వైరుధ్యం ఉంటుంది. తేడా అంతా మతాన్ని అవలంబించడంలో, ఆచారాలలో ఉంటుంది. వాటితో లౌకిక రాజ్యానికి సంబంధమే లేదు' అని జీవిత సత్యాన్ని ఆయన బోధించాడు. తాను స్వయంగా నిర్వహించిన 'హరిజన్' పత్రికలో 24-8-1947న మతానికి, రాజ్యానికి ఉండాల్సిన తేడాను స్పష్టంగా ఇలా రాశాడు. "నేనే గనుక నియంతనయితే మతం మరియు రాజ్యం వేరుగా ఉంచుతాను. నేను నా మతంపై ప్రమాణం చేస్తున్నాను. నేను దాని కోసం చనిపోతాను. అయితే అది నా వ్యక్తిగత వ్యవహారం. రాజ్యానికి (ప్రభుత్వానికి) దానికి సంబంధంలేదు" "నాకే కనుక అధికారం ఉంటే, మతతత్వాన్ని ప్రోత్సహించే ఎత్తుగడతో రాసిన రచనలన్నిటినీ నిషేధిస్తా" అని హెచ్చరించాడు. 'మతతత్వం దేశ వ్యతిరేకమే కాదు, అది హిందూ మతతత్వమైతే హిందూ మత వ్యతిరేకం, ముస్లిం మతతత్వమైతే ముస్లిం మత వ్యతిరేకం అని' ఆయన నిరంతరం ఘోషించాడు.

కానీ ఈ రోజు పాలక వర్గ పార్టీలు చేస్తున్నది ఏమిటి? తరాలుగా ఏర్పడి జీవనవిధానంగా కొనసాగుతున్న మత సామరస్యానికి తీవ్ర ప్రమాదం తెచ్చేటట్లు మాట్లాడటం, వ్యవహరించడం పెరిగిపోతున్నది. ఆరు నెలలు కలిసి తిరిగితే వారు వీరవుతారన్నట్లు బిజెపితో స్నేహం చేసిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు, బీహార్‌లో నితీష్ కుమార్‌లు మతతత్వం వైపు అడుగులు వేస్తున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా మతతత్వ భావజాల వ్యాప్తి అత్యంత ప్రమాదకరం. రాజకీయంగా కూడా అది కమలం పార్టీకే బలం చేకూరుస్తుంది తప్ప ప్రాంతీయ పార్టీలు బావుకునేది ఏమీ వుండదు. శివసేన, అన్నా డిఎంకె వంటి పార్టీల అనుభవం అదే! గాంధీజీ చెప్పినట్లు 'మత హింస లేకుండా మతతత్వ భావజాలం జీవిస్తుంది. కానీ ముందుగా మతతత్వ భావజాలం వ్యాప్తి జరగకుండా మత హింస వుండదు'. అందుకే 1939 చివరి నుండి ఆయన తుది శ్వాస వరకు ఈ మతతత్వాన్ని ఎదిరించాడు. 1945 నుండి దేశంలో పేట్రేగిన మతోన్మాద హింసపై ఆయన తీవ్రంగా కలత చెందాడు. 77 సంవత్సరాల వయసులో దాదాపు ఒంటరిగా మత హింస జరుగుతున్న బెంగాల్‌లోని నౌఖాలీ, బీహార్, కలకత్తా, ఢిల్లీలో మత సామరస్యం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడాడు. బీహార్ హిందువులు తమ పద్ధతులు మార్చుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని 1946 నవంబర్ 6న హెచ్చరించాడు. 1947 జనవరిలో నౌఖాలీలో హిందువులపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా గ్రామ వీధుల్లో చెప్పులు లేకుండా పాదయాత్ర చేయడమే కాక, ఒక పేద ముస్లిం ఇంట కొన్ని రోజులపాటు నివసించాడు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమివేయడంలో విశేష కృషి చేసిన గాంధీజీ, హిందూ మతోన్మాది గాడ్సే చేతిలో బలికావడం మతోన్మాద వికృత చేష్టకు పరాకాష్ట. ఎవరు, ఏ రూపంలో మతోన్మాదాన్ని పెంచి పోషించినా ప్రతిఘటించడమే ఆ మహాత్ముడికి ఇచ్చే నిజమైన నివాళి.

గాంధీజీ 1939 చివరి నుండి తన తుది శ్వాస విడిచే వరకు ఈ మతతత్వాన్ని ఎదిరించాడు. 1945 నుండి దేశంలో పేట్రేగిన మతోన్మాద హింసపై ఆయన తీవ్రంగా కలత చెందాడు. 77 సంవత్సరాల వయసులో దాదాపు ఒంటరిగా మత హింస జరుగుతున్న బెంగాల్‌లోని నౌఖాలీ, బీహార్, కలకత్తా, ఢిల్లీలో మత సామరస్యం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడాడు. బీహార్ హిందువులు తమ పద్ధతులు మార్చుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని 1946 నవంబర్ 6న హెచ్చరించాడు. 1947 జనవరిలో నౌఖాలీలో హిందువులపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా గ్రామ వీధుల్లో చెప్పులు లేకుండా పాదయాత్ర చేయడమే కాక, ఒక పేద ముస్లిం ఇంట కొన్ని రోజులపాటు నివసించాడు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమివేయడంలో విశేష కృషి చేసిన గాంధీజీ, హిందూ మతోన్మాది గాడ్సే చేతిలో బలికావడం మతోన్మాద వికృత చేష్టకు పరాకాష్ట. ఎవరు, ఏ రూపంలో మతోన్మాదాన్ని పెంచి పోషించినా ప్రతిఘటించడమే ఆ మహాత్ముడికి ఇచ్చే నిజమైన నివాళి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

వక్ఫ్ చట్ట సవరణలు - తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

విమర్శ

యం.ఏ.గఫూర్

వక్ఫ్ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి లక్షలాది ఎకరాల భూములను కాజేసే దురుద్దేశంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి అనేక మౌలిక సవరణలను ప్రతిపాదించింది. ఇవి ఆమోదం పొందితే వక్ఫ్ ఆస్తుల స్వభావం పూర్తిగా మారిపోతుంది. వక్ఫ్ ఆస్తులు కలెక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధార పడాల్సి వస్తుంది. ముస్లింల స్కూళ్లు, ఇతర విద్యాలయాలు, ధార్మిక సంస్థలు తమ ఆస్తులను కోల్పోవలసి వస్తుంది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ కూడా ముస్లింలకు సంబంధం లేకుండా చేసే అనేక సవరణలు ఇందులో ఉన్నాయి. పార్లమెంటులో వామ పక్షాలు, 'ఇండియా' బ్లాక్ పార్టీలు పెద్ద ఎత్తున ఈ సవరణలను వ్యతిరేకిస్తూ, ఆందోళన చేయటంతో ఈ బిల్లు జాయింట్ పార్లమెంట్ కమిటీకి (జె.పి.సి) పంపబడింది. యథారూపంలో ఈ బిల్లును రాజ్యసభలో ఆమోదింపచేసుకునే బలం బిజెపికి లేకపోవటం కూడా దీనిని జె.పి.సి కి పంపటానికి ఒక కారణం.

ఈ బిల్లును ఆమోదింప చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ బిల్లు పట్ల లేనంతగా తొందర పడుతోంది. అందుకవసరమైన అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. ఒక నెలలో మూడు సార్లు జె.పి.సి ని సమావేశ పరచటం బహు అరుదుగా జరుగుతుంది. వక్ఫ్ సవరణలపై వేసిన జె.పి.సి లో స్టేక్ హోల్డర్ల అభిప్రాయాలను తీసుకోవాలని బలమైన అభిప్రాయం రావటంతో జెపిసి ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రాష్ట్రాలకు వచ్చి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన రెండు ప్రభుత్వాల, మైనారిటీ సంఘాల, వాటి సంస్థలతో పాటు పెద్దల అభిప్రాయాలు ముస్లిం సంస్థలు ఇతర పెద్దల అభిప్రాయాలను సేకరిస్తామని జె.పి.సి తరపున ప్రకటించింది. సెప్టెంబరు 28న హైదరాబాద్‌లోని తాజ్ బంజారా హోటల్‌లో జె.పి.సి సమావేశం జరగనున్నందున తమ అభిప్రాయాలను తెలిపేందుకుగాను ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కొంత మందిని ఎంపిక చేసింది. అధికారులు, రిటైర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎంపిక చేసి జె.పి.సి కి తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు అవకాశం కల్పించింది.

అయితే జె.పి.సి ఛైర్మన్, మెజార్టీగా ఉన్న బిజెపి ఎంపీలు ఈ ప్రజాభిప్రాయ సేకరణను ఒక తూతూ మంత్రంగా మార్చేసి తమ అభిప్రాయాలనే ప్రజాభిప్రాయంగా కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలనే పట్టుదలతో ఉన్నట్లుగా అర్థమైంది. రిటైర్డు ఐఎఎస్ అధికారి, చాలా కాలం ఉమ్మడి రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేసిన షఫిఖుజ్జమాన్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎంపిక చేసి తమ వాదనలను వినిపించమని కోరింది. అయితే, జె.పి.సి ఛైర్మన్ ఆయనకు అడుగడుగునా అడ్డు పడుతూ తాము ఎంపీలమని, తమకు అన్ని విషయాలు తెలుసని, మీరు చెప్పింది చాలంటూ బలవంతంగా ఆయనను ఆపారు. జె.పి.సి లోని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజవాది పార్టీ, ఎం.ఐ.ఎం ప్రతినిధులు పెద్ద ఎత్తున గొడవ చేసి ఛైర్మన్ ముందుకు వచ్చి మీ వ్యక్తిగత ధోరణి వల్ల జె.పి.సి ఉద్దేశం నెరవేరకుండా పోతుందని, ఈ ఏకపక్ష ధోరణి నశించాలని నినాదాలు చేశారు. గొడవ చల్లారాక...ఈ సవరణలు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన రాయితీలకు వ్యతి రేకంగా ఉన్నాయని, ఎండోమెంట్స్ యాక్టును మార్చకుండా కేవలం వక్ఫ్ యాక్టును సవరించటం మైనారిటీల పట్ల వివక్షత చూపటమేనని ఆయన తిరిగి చెబుతూండగనే సమయం అయి పోయిందంటూ బలవంతంగా ఆపేశారు. మరల అందరూ గొడవ చేస్తే ఇతర ప్రతినిధులు రెండేసి నిమిషాల చొప్పున మాట్లాడవచ్చని అవకాశం కల్పించారు. మాజీ శాసనసభ్యుడిగా, బోర్డు సభ్యుడిగా నేను అవకాశం తీసుకొని ఈ సవరణలు రాజ్యాంగంలోని మౌలిక అంశాలకు భిన్నమైనవని ఆర్టికల్ 26 ఎ, ఆర్టికల్ 30లలో మైనారిటీలకు కల్పించిన ప్రాథమిక హక్కును కాలరాస్తున్నాయని మాట్లాడుతుండగానే ఒక్క నిమిషం కూడా పూర్తి కాకముందే సమావేశం ముగిస్తున్నట్లుగా ఛైర్మన్ ప్రకటించారు. మిగతా సభ్యులు ఎంత గొడవ చేసినా వినకుండానే వారేం చెప్పబోతున్నారో, ఏం చేయాలో కూడా తనకు తెలుసని గట్టిగా తగవుకు దిగటంతో అభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.



ఈ ప్రజాభిప్రాయ సేకరణకు వందలాది మంది ముస్లిం పెద్దలు రెండు రాష్ట్రాల నుండి హాజరయ్యారు. కాని వారికి జె.పి.సి తో కలసి తమ అభిప్రాయాల్ని చెప్పుకునే అవకాశం ఇవ్వలేదు. నోట్ ఏదైనా ఉంటే ఇచ్చిపోండని అధికారులతో చెప్పించారు. తెలంగాణ తరపున హాజరైన పెద్దల అనుభవం కూడా ఇదే. విజయసాయి రెడ్డి ప్రత్యేకంగా వైసిపి తరపున కొంతమంది పెద్దలను ఈ ప్రజాభియ సేకరణకు హాజరయ్యేలా చూశారు. ప్రధానంగా రిటైర్డు ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ ఈ సవరణలను వ్యతిరేకిస్తూ మాట్లాడుతుండగానే వారి పట్ల కూడా తీవ్రమైన అసహనాన్ని వ్యక్తం చేసిన జెపిసి ఛైర్మన్ మధ్యంతరంగానే వారిని ఆపివేశారని తెలుస్తున్నది.

31 మంది ఎంపీలు ఫైవ్‌స్టార్ హోటళ్లలో బసచేసి కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణను ఒక తంతుగా మార్చి...తమ అభిప్రాయాలను మెజారిటీ సభ్యుల నివేదికగా ఇవ్వటం ద్వారా...వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఈ సవరణలను ఆమోదించేలా బిజెపి ముందస్తు ప్రణాళికతో ఉందని తెలుస్తున్నది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా వెళ్లిన మమ్మల్ని ప్రతిపక్ష ఎంపీలు పక్కకు తీసుకువెళ్లి కనీసం మహారాష్ట్ర ఎన్నికలు అయ్యేంత వరకైనా ఈ బిల్లు పార్లమెంట్‌కు రాకుండా సి.ఎం చంద్రబాబు ఒత్తిడి చేసేలా చెప్పమని కోరారు. వైసిపి వ్యతిరేకిస్తున్నందున తెలుగుదేశం కూడా అదే వైఖరి తీసుకుంటే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందదు. మరి టిడిపి ఏ వైఖరి తీసుకుంటుందోనని ముస్లిం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

/ వ్యాసకర్త మాజీ శాసనసభ్యులు/
సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

అంటరానితనం, అణచివేత ఇంకానా!

సందర్భం

అంద్ర మాల్యాద్రి

సంపద సృష్టికి, సమాజాభివృద్ధికి తరతరాల నుండి శ్రమను ధారపోస్తున్న దళితులు నేటికీ అమానుషమైన అంటరానితనం, కుల వివక్ష, అత్యాచారాలు, అణిచి వేతలకు, సాంఘిక బహిష్కరణలకు గురవుతున్నారు. భూమి, నీరు, సంపద, బడ్జెట్, అభివృద్ధిలో వాటా దక్కక, కేటాయింపులు లేక, చేసినవీ అందక పేదలుగానే వున్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అందడం లేదు. దళితుల సామాజిక, ఆర్థిక సమానత్వ సాధనకై 'కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం' (కె.వి.పి.ఎస్) 1998 అక్టోబర్ 2న ఏర్పడింది. కుల వివక్ష రూపాలు, సమస్యలను గుర్తించి వాటి నిర్మూలనకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో దళితులకు అండగా పోరాడుతున్నది. సమాజంలో చైతన్యం పెంచేందుకు ప్రయత్నిస్తోంది. దళితులు, అభ్యుదయ వాదులందరినీ సమీకరించి ప్రతిఘట నోద్యమాలను నిర్వహిస్తున్నది.

హోటళ్లు, సినిమా హాళ్ళల్లో అందరం కలిసే వుంటున్నాం. అంటరానితనం, కుల వివక్ష ఇంకా ఎక్కడుంది? ఇప్పటికే అనేక దళిత సంఘాలుండగా కె.వి.పి.ఎస్ అవసరం ఏమిటనే అనేక విమర్శలు, వాదనలు ఆనాడు వచ్చాయి. సంఘం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రంలో అంటరానితనం, కుల వివక్ష రూపాలు, దళితుల సమస్యలపై 11 వేల గ్రామాల్లో సర్వేలు నిర్వహించగా వెల్లడైన ఘటనలు హృదయ విదారకంగా వున్నాయన్నారు.

కె.వి.పి.ఎస్ పోరాట ఫలితంగా ఏకసభ్య కమిషన్, ఎస్.సి-ఎస్.టి కమిషన్, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, శ్మశాన పరిరక్షణకు జీవో-1235 లాంటి అనేక విజయాలు సాధించింది. పసిబిడ్డ గొంతెండి దాహమంటున్నా ఊరుమ్మడి బావిలో నీళ్ళు తోడుకోలేని దుస్థితి. హోటళ్ళలో టీ తాగుదామన్నా వేరే గ్లాసు. గడ్డం గీయరు. రచ్చబండపై కూర్చోనివ్వరు. ఇటువంటి అంటరానితనం నేటికీ చాలా జిల్లాల్లో వుంది. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములు ఎదురొస్తే దళితులు వంగి దండం పెట్టాలి. కష్టాలన్నీ దేవుడికైనా చెప్పుకుందామంటే గుడి మెట్ల దగ్గరికే రానివ్వరు. చివరకు కాటికి వెళ్ళినా వివక్షే. అన్ని కులాలవారి దహన సంస్కారాలు చేసే దళితుడికి శ్మశానం లేదు. ఇతర కులాల శ్మశాన వాటికల్లో దళితుల శవాలను సమాధి చేయనివ్వరు.

దళితులకు కేటాయించిన నిధులు తక్కువ. విడుదల తక్కువ. ఖర్చు ఇంకా తక్కువ. మాకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు మాకే ఖర్చు చెయ్యాలని ఆందోళన చేస్తున్నప్పటికి గత ప్రభుత్వాలు దారి మళ్లించాయి. కె.వి.పి.ఎస్ వీటికి వ్యతిరేకంగా పోరాడింది. నేటి చంద్రబాబు ప్రభుత్వమైనా సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి ఖర్చు చెయ్యాలి.

మహనీయుల స్ఫూర్తితో దళితుల సమస్యలపై సామాజిక చైతన్య యాత్రలు జరిగాయి. అంటరానితనం, కుల వివక్షను వ్యతిరేకించే వారందరినీ సమైక్యపరిచి మానవహారాలు, పాదయాత్రలు...ఫూలే, అంబేద్కర్, పెరియార్, నారాయణ గురు, గుర్రం జాషువా, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి సామాజికోద్యమ నాయకుల జయంతి వర్ధంతుల సందర్భంగా కె.వి.పి.ఎస్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. నేడు దళితులపై జరుగుతున్న దుర్మార్గమైన దాడులకు వ్యతిరేకంగానూ పోరాడుతున్నది.

ప్రజాప్రతినిధులు సైతం దళితులను అవమాన కరంగా మాట్లాడుతుంటారు. వీటిపై కేసులు లేవు. రాజీ ప్రయత్నాలు సరేసరి. రాష్ట్రంలో పెరుగుతున్న దాడులు, కుల వివక్ష నిర్మూలనకు కృషి లేదు. దళితులకు ఉన్న రక్షణ చట్టాలు అమలు కావడం లేదు. ఆ చట్టాలతో పాటు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయడమేగాక దళితులకు రక్షణ కల్పించాలి. చట్టాల పట్ల అవగాహన కల్పించాలి. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.

/వ్యాసకర్త కె.వి.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
సెల్ : 9490300366 /

(రెగ్యులేషన్-15(ఐ)(ఎ) చూడండి)

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి సమక్షంలో, విశాఖపట్నం వద్ద

1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయి సబ స్ట్రీట్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20

ఓఎ 648/2024

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సూర్యారావుపేట శాఖ, ప్రతినిధియైన దీని బ్రాంచి మేనేజర్, విజయవాడ,. .... దరఖాస్తుదారు

మరియు

1. శ్రీ అదప శివపరసాద రావు, దేవి శ్రీ వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ యొక్క యజమాని.
2. శ్రీ మామిడి వెంకట కోటేశ్వర రావు
3. శ్రీమతి జొన్నలగడ్డ మల్లేశ్వరి ....ప్రతివాదులు

టు:
ప్రతివాది 1: శ్రీ అదపు శివపరసాద రావు, తండ్రి కోటేశ్వర రావు, వయసు 72 సం॥లు, దేవిశ్రీ వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ యొక్క యజమాని; దీని వ్యాపారం: డోర్ నం.24-8-14, కోనేరు రోడ్, ఆర్. అగ్రహారం, గుంటూరు, ఆం.ప్ర. పిన్-522003 మరియు డోర్ నం.24-8-14, కోనేరు రోడ్, ఆర్. అగ్రహారం, గుంటూరు, ఆం.ప్ర. పిన్-522003 మరియు సాయి మల్లికార్జున అపార్టుమెంట్ యొక్క 4వ అంతస్తులో ఫ్లాట్ నం.404, 1వ లైన్, చుట్టుగుంట సెంటర్, గుంటూరు, ఆం.ప్ర, పిన్-522004.
ప్రతివాది 2: శ్రీ మర్నిది వెంకట కోటేశ్వర రావు, తండ్రి ప్రభాకర రావు, వయసు: 45 సం॥లు, డోర్ నం.13-2-42, 1వ లైన్, గుంటూరు వారి తోట, గౌడి మఠం, గుంటూరు, ఆం.ప్ర, పిన్-522003.
ప్రతివాది 3: శ్రీమతి జొన్నలగడ్డ మల్లేశ్వరి, భర్త రామ్‌మోహన్ రావు, వయసు 62 సం॥లు, డోర్ నం.2-28-ఎ, తక్కెళ్లపాడు, గుంటూరు, ఆం.ప్ర, పిన్-522509.

పత్రికా ప్రకటన రూపేనా ప్రత్యామ్నాయ సేవతో సమ్మన్లు

1. ఏదైతే, ప్రస్తుత& తదుపరి వడ్డీ మరియు ఇతర పరిహాలతోపాటు దానిలో పేర్కొనబడిన మొత్తాలను రికవరీచేయుట కొరకు మీ పై డెట్స్ డ్యూటు బ్యాంక్స్& ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 19 క్రింద పై దరఖాస్తును ప్రవేశపెట్టారు. మీరు క్లెయింకు సమాధానంగా 07.10.2024న ట్రిబ్యునల్ సామాచారం అనుసరించి తదుపరి ఉ॥ 10:30గం.లకు లేదా అట్టి సమయం వద్ద ఈ ట్రిబ్యునల్ సమక్షంలో హాజరై మరియు వ్రాతపూర్వక టైటిల్ నివేదికకు సమ్మన్లును మీకు ఇవ్వబడుచున్నవి.
2. దరఖాస్తు కాపి మరియు అనుబంధంను ట్రిబ్యునల్ వారి సమక్షంలో మీరు హాజరై సేకరించవచ్చును.
3. ఒకవేళ ఏవేని పత్రాలను మీరు ఫైల్‌చేయదలచినచో, వ్రాతపూర్వక నివేదికతోపాటు జాబితాతో దానిని మీరు ఫైల్‌చేయండి.
4. మీరు మి రిజిస్టర్డు చిరునామా మరియు మెమోను ఎప్పుడైతే సూచించినట్లుగా మీరు స్వయంగా లేదా ప్లీడర్/అడ్వకేట్ ద్వారాకాని ట్రిబ్యునల్ సమక్షంలో హాజరగుటకు ఫైల్‌చేయండి.
5. సదరు తేదీన మీరు హాజరగుటలో డిఫాల్టిచెందినచో, మీ గైర్హాజరులో ప్రొసీడింగ్స్ సమీక్షించి నిర్ణయం తీసుకోబడుతుంది.

నా స్వహస్తాలతో ఈ ట్రిబ్యునల్ ముద్రవేసి **3 సెప్టెంబర్, 2024**న ఇవ్వబడినది.

అధికారి సంతకం
సమ్మన్స్ జారీచేయు అధికారి
అసిస్టెంట్ రిజిస్ట్రార్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
విశాఖపట్నం.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగపురం, అహ్మదాబాద్-09.
బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ముందస్తు అమ్మకపు ప్రకటన

టు: 1. వేంకటేశ్వర డిపార్టుమెంట్ స్టోర్స్, డోర్ నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, విజయవాడ-520007, ఆం.ప్ర. **2) లింగమల్లు వేంకటేశ్వర్లు (మరణించిన వారి చట్టబద్ద వారసులు ద్వారా) (లింగమల్లు హైమావతి (చట్టబద్ద వారసులు),** డోర్ నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబడిపేట, విజయవాడ-520002, ఆం.ప్ర. **3) లింగమల్లు నాగ వెంకట సాయి కుమార్ (చట్టబద్ద వారసులు),** డోర్ నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబడిపేట, విజయవాడ-520002, ఆం.ప్ర. **4) డి. వుటుకూరి నాగ వెంకటలక్ష్మి సుప్రియ (చట్టబద్ద వారసులు) వుటుకూరి నాగ వెంకట రామకృష్ణ,** నం.4-24-1/ఎ, ముక్క అప్పారావు వీధి, లంబడిపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆం.ప్ర.-520001. **4) లింగమల్లు హైమావతి,** డోర్ నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబడిపేట, విజయవాడ-520002, ఆం.ప్ర.

డియర్ సర్/మ్యాడం,

విషయం: ముందస్తు అమ్మకపు ప్రకటన

రెఫరెన్స్: వేంకటేశ్వర డిపార్టుమెంట్ స్టోర్స్ పేరున **రుణ ఖాతా నం.3574184-22303221.**

1. మీరు హామీచూపిన పై చెప్పిన సదుపాయం పొంది, **లోన్ ఖాతా నం.లు 3574184-22303221** పరిధిలో మీరు ఒక రుణ సదుపాయం పొందియున్నారు. మీరు ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ తాకట్టుపెట్టినవి ఇందు దిగువ ప్రత్యేకంగా వివరించబడినవి.
రికార్డుల ప్రకారం, రుణానికి సంబంధించిన వడ్డీ వాయిదాలు & అసలు ను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు మరియు మీ రుణ ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మీరు తదుపరి జాగ్రత్త వహించవలసింది ఏమనగా, దానిననుసరించి చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలుతో **18.10.2023** నాటికి **రూ.32,94,083/- (రూపాయలు ముప్పై రెండు లక్షల తొంబై నాలుగు వేల ఎనభై మూడు మాత్రమే)**ల కొరకు చెల్లించవలసిందిగా కోరుతూ సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను **తేది: 18.10.2024న డిమాండ్ నోటీసు** జారీచేశాము. అయితే, పై సదరు నోటీసుకు మీరు స్పందించక, అవసరమైన పంచనామా& పరిశోధన డ్రాయింగ్ ద్వారా **తేది: 05.01.2024 నాటి స్వాధీనతా ప్రకటన** ఆధారంగా పై చెప్పిన ఆస్తిని లాంఛనప్రాయ స్వాధీనంచేసుకున్నాము మరియు **28.09.2024**న షెడ్యూలు ఆస్తిని మేము భౌతిక స్వాధీనంచేసుకున్నాము.
2. సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్-రూల్ (5)(6)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పేరు పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నామని మీరు తదుపరి జాగ్రత వహించండి, పేరు చూపిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకానికి ముందుకుసాగుతాము:
3. మీ రుణ ఖాతా పై మీ మిగతా పూర్తి బకాయి **30.09.2024** నాటికి **రూ.39,72,770/-**గా దయచేసి గమనించండి మరియు ఈ నోటీసు తేదీ నుండి **30 రోజుల్లోగా రూ.39,72,770/-లను** చెల్లించవలసిందిగా మిమ్ములందరినీ కోరబడుచున్నది, విఫలం చెందిన పేరుగల ఏదైతే స్థిరాస్తిని **బహిరంగ వేలం** ద్వారా విక్రయించబడుతుంది.
4. షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&(6) క్రింద దీనిని దయచేసి నోటీసుగా భావించగలరు, ఏదైతే అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో మీ రుణ ఖాతా పై మిగతా మొత్తాలను రికవరీ చేయుల కొరకు తాకట్టుపెట్టిన ఆస్తిని అమ్మకానికి పెట్టబడుతుంది, ఏదైతే దయచేసి గమనించగలరు.

సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా విజయవాడ, విద్యాధరపురం, ఆర్.ఎస్.నం.143, మున్సిపల్ వార్డు నం.30, పాత అసెస్మెంట్ నం.3826బి/20ఎ, కొత్త అసెస్మెంట్ నం.34464, డోర్ నం.5-6-59/106/2, విస్తీర్ణం 160-0చ.గ.లు లేదా 133-78చ.మీ.లు సైటు గ్రౌండ్ & మొదటి అంతస్తులతో ఆర్‌సిసి భవనము, ఈ సరిహద్దులతో: **ఉత్తరం:** డి.ఎల్. నరసింహం ఆస్తి 24-8అ.లు, **దక్షిణం:** 33-0అ.ల వెడల్పు రోడ్డు 24-8అ.లు, **తూర్పు:** కోచెర్ల హనుమాచారి ఆస్తి 58-అ.లు, **పడమర:** కె. చాంద్ ఆస్తి 58-అ.లు.

తేది: 02.10.2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్థు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటిసులో పేర్కొన్న బకాయి **తేది.24.07.2024 నాటికి 1.HTL Loan A/c No. 40810023315కు రూ.28,25,072/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) తేది.24.07.2024 నాటికి 2.Suraksha Loan A/c No.40822569757కు రూ.2,38,313/- (అక్షరాల రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: 1) శ్రీ కడియాల రామకృష్ణ, తండ్రి: వెంకట రావు,** డి.నెం.16-9-512, 6వ లైన్, వికాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522006 మరియు సమీప డి.నెం.2-16, బ్లాక్ నెం.ఎఫ్, ఫ్లాట్ నెం.425, 3వ అంతస్థు, జన చైతన్య హ్యాపీ హోమ్స్, రత్నగిరి నగర్ ఏరియా, పెదపలకలూరు, తురకపాలెం రోడ్డు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522009 వారిని కోరుతూ **తేది.24.07.2024న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు డిమాండు నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత **ఏమీ** చెల్లించియుండలేదు. అనంతరం **తేది.26.09.2024** నాటికి **1.HTL A/c కు రూ.28,21,420/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే) 2.Suraksha A/c కు రూ.2,38,225/- (అక్షరాల రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జిలు మొ॥నవి ఋణగ్రహీత/హామీదారు బకాయి పడియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.26.09.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.26.09.2024** నాటికి **1.HTL A/c కు రూ.28,21,420/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే) 2.Suraksha A/c కు రూ.2,38,225/- (అక్షరాల రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు సిటీ & జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ లిమిట్స్, రత్నగిరి నగర్ ఏరియా, పెదపలకలూరు రోడ్డు, సమీప డోర్ నెం.2-16, పెదపలకలూరు డి.నెం.366 వద్దనున్న 9680 చ॥గ॥ లేదా 8093.44 చ॥మీ॥ల ఖాళీ స్థలము అందు గల జన చైతన్య హ్యాపీ హోమ్స్‌నకు **హద్దులు: తూర్పు:** బొబ్బా సీతాంబ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** వీరా స్వామి గారికి చెందిన ఆస్తి మరియు 40అ॥ల వెడల్పు రోడ్డు మరియు ఇతరులు, **పడమర:** వీర రాఘవయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** చేబ్రోలు గాంధీ చౌదరి గారికి చెందిన ఆస్తి మరియు 30అ॥ వెడల్పు రోడ్డు మరియు ఇతరులు.
ఈ హద్దుల మధ్య 9680 చ॥గ॥ లేదా 8093.44 చ॥మీ॥ల ఖాళీస్థలం మరియు అన్ని యాజిమెంటరీ హక్కులు మరియు అనుబంధాలు మొ॥నవి వాటితో సహా

షెడ్యూల్-బి: మొత్తం విస్తీర్ణం 9680 చ॥గ॥లలో అవిభాజ్యపు, అనిర్దిష్టపు వాటా విస్తీర్ణం 48.26 చ॥గ॥ లేదా 40.35 చ॥మీ॥.లలో ప్లింత్ ఏరియా 1262 చ॥అ॥ (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్)లతో "జన చైతన్య హ్యాపీ హోమ్స్" బ్లాక్ నెం.ఎఫ్, 3వ అంతస్థులోని ఒక ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ నెం.425 దస్తావేజు నెం.1928/2022, తేది: 14.03.2022 ప్రకారం ఈ ఆస్తి **శ్రీ కడియాల రామకృష్ణ, తండ్రి: వెంకటరావు** గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు కామన్ స్టెప్స్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య తెలిపిన "జన చైతన్య హ్యాపీ హోమ్స్" 3వ అంతస్థు, ఫ్లాట్ నెం.425 అన్ని కామన్ మరియు ఉమ్మడి హక్కులతో సహా యాజిమెంటరీ హక్కులు, అనుబంధాలతో సహా.

తేది : 26.09.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మంగళగిరి భారతీయ స్టేట్ బ్యాంక్

త్వరలో కానిస్టేబుళ్ల నియామకాలు

- హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 6,100 పోస్టులకు సంబంధించిన శారీరక సామర్థ్య (పిఎంటి, పిఇటి) పరీక్షలను ఐదు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. 2022 లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరు కాగా, అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో సహా పలు కారణాల వల్ల ఈ ప్రక్రియ వాయిదా పడిందని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ ప్రకియలో రెండవ దశను వెంటనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రెండవ దశ అప్లికేషన్ ఫారం నింపడానికి, భర్తీ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (slprb.ap.gov. in) వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఆమె తెలిపారు. ఈ దశలో ఉత్తీర్ణులైన వారికి తుది దశగా రాతపరీక్ష ఉంటుందని తెలిపారు.

హోం మంత్రికి ధన్యవాదాలు : నారా లోకేష్

అర్ధాంతరంగా నిలిపివేసిన కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ప్రజా దర్బార్‌లో ఈ మేరకు పలువురు నిరుద్యోగులు తమ సమస్యలు వివరించారని పేర్కొన్నారు. ఆ వినతులను హోంమంత్రికి పంపిన వెంటనే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

'సిట్'కు బ్రేక్

- 3వ తేదీ తరువాతే తిరిగి నిర్ణయం : డిజిపి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల లడ్డూ కల్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 'సిట్' దర్యాప్తునకు బ్రేక్ పడింది. సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవాల బందోబస్తుపై సమీక్షించేందుకు మంగళవారం వచ్చిన ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ అంశంపై కేసు తీవ్రత వల్లే సిట్ వేయాల్సి వచ్చిందన్నారు. అయితే, తిరుమల లడ్డూ అంశంపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్నందున సిట్ దర్యాప్తును తాత్కాలికంగా ఆపుతున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలకనుగుణంగా విచారణపై నిర్ణయం ఉంటుందన్నారు. తిరుమల లడ్డూ అంశంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై సోమవారం విచారణ జరిగిందని, ఆ సమయంలో సిట్ లేదంటే స్వతంత్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించే అంశంపై అభిప్రాయం తెలియజేయాలని సొలిసిటర్ జనరల్‌ను ధర్మాసనం కోరిందని చెప్పారు. అక్టోబర్ 3న తదుపరి విచారణ సమయంలో ఈ అంశంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. బ్రహ్మోత్సవాల కోసం నాలుగు వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తామన్నారు. విలేకర్ల సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న డిజిపి

ఇరాన్ ప్రతీకారం

మొదటి పేజి తరువాయి

మొదలెట్టాయి. ఐరాసలో ఇరాన్ ప్రతినిధి బృందం మాట్లాడుతూ, యూదు దురహంకార ప్రభుత్వ ఉగ్రవాద చర్యకు న్యాయమైన,హేతుబద్ధమైన, తర్క బద్ధమైన ప్రతిస్పందనే ఇది అని అన్నారు.

భూతల దాడులకు దిగిన ఇజ్రాయిల్

హిజ్బుల్లా స్థావరాలను, కమాండర్లను లక్ష్యంగా చేసుకుని ఇప్పటివరకు వైమానిక దాడులతో విరుచుకుపడిన ఇజ్రాయిల్ ఇక భూతల దాడులు చేసేందుకు సిద్ధమైంది. దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు మంగళవారం చొచ్చుకువెళ్ళాయి. ఇజ్రాయిల్ సరిహద్దుకు సమీపంలోని గ్రామాల్లో లక్ష్యిత దాడులకు దిగుతున్నాయి. కాగా ఈ దాడులు స్థానికమైనవని, పరిమితమైనవని మిలటరీ చెబుతోంది. సరిహద్దు నుండి 60కిలోమీటర్ల మేరా విస్తరించిన ప్రాంతాల నుండి తక్షణమే ప్రజలు ఖాళీ చేయాలని ఆర్మీ ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర ప్రాంతంలో ఆపరేషన్ల కోసం మరిన్ని రిజర్వ్ బలగాలను ఇజ్రాయిల్ సమీకరిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో లక్ష్యిత దాడులపై ఇజ్రాయిల్, అమెరికాకు సమాచారమందించింది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ మిలటరీ ఆపరేషన్స్‌పై సవివరంగా చర్చించారని ఆయన కార్యాలయం పేర్కొంది. గాజాలో దాడులు ఆరంభమైనప్పటి నుండి పాలస్తీనాకు మద్దతుగా హిజ్బుల్లా, ఇజ్రాయిల్‌పై రాకెట్, క్షిపణుల దాడులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో హిజ్బుల్లాపై ఒత్తిడి పెంచాలన్నది ఇజ్రాయిల్ ఆలోచనగా వుంది. 2006 తర్వాత ఇజ్రాయిల్ హిజ్బుల్లా మధ్య భూతల పోరు మళ్ళీ ఇప్పుడే జరుగుతోంది. కాగా దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు ప్రవేశించాయన్న వార్తలను హిజ్బుల్లా ఖండించింది. శత్రువుతో ప్రత్యక్షంగా పోరుకు దిగేందుకు తమ ఫైటర్లు సిద్ధంగా వున్నారని హిజ్బుల్లా గ్రూపు ప్రతినిధి మహ్మద్ అసిఫి తెలిపారు. ఇజ్రాయిల్‌లోని లక్ష్యాలపై మధ్యంతర శ్రేణి క్షిపణులు ప్రయోగిస్తున్నామని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణి దాడులకు దిగేందుకు ఇరాన్ సమాయత్తమవుతోందని అమెరికా అధికారులు తెలిపారు. దీనివల్ల ఇరాన్‌కే విపత్కర పర్యవసానాలు వుంటాయని హెచ్చరించారు.

ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమే

కాగా, భూతల దాడులను ప్రపంచనేతందరూ ముక్త కంఠంతో ఖండించారు. ఇది ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని పిలుపిచ్చారు. గాజా, లెబనాన్ ప్రజలకు అండగా వుంటూ హింస, దాడులు విరమించాలని యావత్ ప్రపంచం పిలుపిస్తూ వుంటే అమెరికా మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటిస్తోంది. సైనిక పరంగా, ఆర్థిక పరంగా ఇజ్రాయిల్‌కు అండగా వుంటామని తెలిపింది.

లెబనాన్‌లోకి చొరబడి ఇజ్రాయిల్ దాడులు జరుపుతున్న తరుణంలో లెబనాన్ ప్రజలకు బాసటగా నిలబడతామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రకటించారు. ఇటువంటి క్లిష్ట సమయంలో తమ లెబనాన్ సోదరులను విడిచిపెట్టలేమని అన్నారు. మరోవైపు లెబనాన్ నుండి బలగాలను ఉపసంహరించుకోవాల్సిందిగా ఇజ్రాయిల్‌ను రష్యా కోరింది. ఈ భూతల దాడుల వల్ల పరిస్థితులు మరింత దిగజారుతాయని, పశ్చిమాసియాలో హింస పెచ్చరిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. మధ్య ప్రాచ్యంలో ఘర్షణలు పరిష్కరించుకోవడానికి శాంతియుత మార్గాలను అన్వేషించాల్సిందిగా కోరింది. లెబనాన్‌పై భూతల దాడులకు దిగడమంటే ఆ దేశ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమే అవుతుందని చైనా పేర్కొంది. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. సంబంధిత సైనిక చర్యల వల్ల ప్రాంతీయ ఉద్రికత్తలు పెచ్చరిల్లుతాయని ఆందోళన చెందింది. ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాల (యుఎన్ఐఎఫ్ఐఎల్)కు చెందిన భారత బృందం దక్షిణ లెబనాన్‌లో మకాం వేసింది. 900మందికి పైగా సైనికులు వున్న భారత బెటాలియన్, ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకు వెళ్ళి పరిమిత పదాతిదళ దాడికి దిగడమంటే ఇజ్రాయిల్ ఆత్మ రక్షణ హక్కు కిందకే వస్తుందని వాషింగ్టన్ వ్యాఖ్యానం చెప్పింది. లెబనాన్‌లో చెలరేగుతున్న హింస ఏ ఒక్కరికీ మంచిది కాదని ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమన్వయకర్త జెనిన్ హెనిస్ వ్యాఖ్యానించారు. హింస ప్రమాదకర స్థాయిలకు చేరుతోందని అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కతార్, జపాన్ సహా పలు దేశాలు ఇప్పటికే తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేశాయి.

వలంటీర్లను తీసుకునేందుకు ఆలోచిస్తాం

మొదటి పేజి తరువాయి

బయటపడే పరిస్థితి రావాల్సి ఉందని తెలిపారు. పది లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉందని, లక్ష కోట్ల రూపాయలు వడ్డీ కట్టాల్సి వస్తోందని, ఎక్కడి నుండి తేవాలో అర్థం కాలేదని అన్నారు. ఎంపీలు మనపట్ల సంజీవనిగా మారారని, రాష్ట్రానికి సంబంధించిన పనులను కేంద్ర ప్రభుత్వం చేసే పరిస్థితి తెచ్చామని వివరించారు.

గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమ

రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా చేస్తామని, 7.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. హంద్రీనీవా నీళ్ల బిందు సేద్యం ద్వారా పొలాలకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి పెన్నాకు అనుసంధానం చేయగలిగితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని వివరించారు. గుండ్రేవుల, ఆర్‌డిఎస్, గురురాఘవేంద్ర ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఓర్వకల్లుకు పరిశ్రమలు తెస్తామని, కర్నూలు-బళ్లారి రహదారిని జాతీయ రహదారి చేస్తామని హామీ ఇచ్చారు.

తనకు వచ్చిన అర్జీలలో 50 శాతం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయని తెలిపారు. భూమి వేరే వాళ్ల పేరున రాసేసుకున్నారని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేస్తూ చట్టం చేశామని, రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు.

ఐవిఆర్ఎస్ ద్వారా కలెక్టర్లు, ఎమ్మెల్యేల పనితీరు తెలుసుకుంటామని తెలిపారు. నీతివంతమైన, సమర్థవంతమైన పాలన అందిస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, ఎంపి బస్తిపాటి నాగరాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి, మాజీ మంత్రులు కెఇ ప్రభాకర్, గుమ్మనూరు జయరాం, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు, కలెక్టర్ పి.రంజిత్ బాషా, గ్రామ సర్పంచి హారిక, ఎంపిటిసి సభ్యులు చంద్ర పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి

- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు నిండనున్న యువతీ, యువకులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్ పేర్కొన్నారు. గతంలో ఓటు హక్కును నమోదు చేసుకోలేక పోయిన వారు, 29.10.24 నుంచి 28.11.24 వరకు నమోదు, అభ్యంతరాలు, కరెక్షన్స్ కోసం దరకాస్తులు చేసుకోవచ్చున్నారు. ఎస్ఎస్ఆర్ -2025కు సంబంధించి ముందస్తు రివిజన్ కార్యకలాపాల పురోగతిని జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక శిభిరాలు నిర్వహించేందుకు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ 29.10.24న ప్రచురణ కోసం డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ తయారీ కోసం అన్ని కార్యకలాపాలను 05.10.24లోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.

కొత్తగా ఓటర్ల లిస్టులో పేర్లను చేర్చడానికి ఫారం-6లో దరఖాస్తు చేసుకోవాలని, విదేశీ ఓటర్ల పేర్లను చేర్చడానికి ఫారం-6(ఎ)లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తొలగింపు/ఎంట్రీలను చేర్చడానికి అభ్యంతరాలు తెలిపేందుకు ఫారం-7 నింపాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎలక్టోరల్ నివాసం మార్చడానికి, ఎంట్రీల సవరణ కోసం, ఎపిక్ రోల్/ప్లేస్‌మెంట్/పిడబ్ల్యుడి మార్కింగ్ ఫారమ్ -8లో దరకాస్తు చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్ పేర్కొన్నారు.

పెరిగిన కమర్షియల్ గ్యాస్... తగ్గిన విమాన ఇంధనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోట్లాది మంది ప్రజలపై ప్రభావం పడే వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై ధర పెంచిన కేంద్రం, విమానయాన ఇంధనం ధర మాత్రం 6.3 శాతం తగ్గించింది. వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కేజీల ఎల్‌పిజి సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెంచినట్లు, వెంటనే అమలులోకి వచ్చినట్లు దేశీయ చమురు సంస్థలు మంగళవారం ప్రకటించాయి. ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1,740కి పెరిగింది. విజయవాడలో సిలిండర్ ధర రూ.1853 నుంచి రూ.1901కి పెరిగింది. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. అంతకుముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. విమాన ఇంధనం ఏవియేషన్ టర్బన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధర లీటరుకు రూ.5.83 లేదా 6.29 శాతం తగ్గాయి. లీటరు ధర దేశ రాజధానిలో రూ.87.59కి చేరింది.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖా కార్యాలయం : # 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ - 520 012.

ఇ-వేలం విక్రయ నోటీసు

(రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9 (1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా : 1) మా క్రియేషన్స్, డో.నం.9-79-9, ధమపూరి వారి వీధి, హిందూ స్కూల్, కొత్తపేట, వార్డు-1, విజయవాడ-520002. **2)** గెహ్లోట్ నందిని, డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522501. **3)** భవర్లాల్ గెహ్లోట్ (మరణించిన వారి ద్వారా చట్టపరమైన వారసులు), డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522 501. (ఎ) గోహ్లోట్ నందిని (చట్టపరమైన వారసులు) డో.నం.1-178, బోస్ బొమ్మ సెంటర్, తాడేపల్లి, గుంటూరు-522 501.

ఖాతా నం. 3461051, పూర్తి బకాయి మొత్తాలు : 30-09-2024 నాటికి రూ.39,60,370/- (ముప్పై తొమ్మిది లక్షల అరవై వేల మూడు వందల డెభై రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు : ..... నిల్.**

స్థిర రెసిడెన్షియల్ ఆస్తి వివరాలు : ఆస్తి షెడ్యూల్ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయం, తాడేపల్లి మండలం, తాడేపల్లి మున్సిపల్ ఏరియా పరిధిలోని తాడేపల్లి రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.210, బ్లాక్ నం.1, డో.నం.1-57 వద్ద మొత్తం విస్తీర్ణం 137.14 చ.గ.లు. ఉన్న హద్దులు : ఉత్తరం : మార్గం 30.0 అ.లు., దక్షిణం : సైట్ మార్గం 4.0 అ.లు., తూర్పు : ఉయ్యాల సరోజని పై కప్పు నీరు పడే 1 అ.లు. వెడల్పు ప్రదేశం 20.6 అ.లు., పడమర : బొజ్జగని మారీ ఆస్తి 41.0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య సైట్ 137.14 చ.గ.లు. లేదా 114.66 చ.మీ.లు. తో గ్రౌండ్, ఒకటవ అంతస్తులు ఆర్‌సిసి భవనం మరియు దానిపై అన్నీ సౌలభ్య హక్కులు.

రిజర్వు ధర	బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డికు చివరి తేది మరియు సమయం
Rs.54,09,990/-	Rs.5,40,999/-	Rs.1,00,000/-	22-10-2024 at 11 AM to 12 Noon	21-10-2024 up to 06:00 p.m

టెండరు కం వేలం అమ్మకపు నియమాలు మరియు నిబంధనలు :

1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://Disposalhub.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. **2)** ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా **https://Disposalhub.com** తో **(CSD@Disposalhub.com** తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"**కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. 1) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; 2) పాన్ కార్డ్ యొక్క కాపీ; 3) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ **https://Disposalhub.com** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు : [illegible] ... **+91 9810029933, +919810029926, +911244233933 CSD@Disposalhub.com** ... [illegible] ... **5)** ఉద్దేశించిన బిడ్డర్ లు తమ బిడ్‌ను **మేనేజర్, మెసర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, భవానిపురం, విజయవాడ-520012.** ... [illegible] ... **(8919595670), రామచంద్ర 9848102103) (7386748107)** మరియు **వంశీకృష్ణ నహిత్ (9000249815)** ... **22.10.2024** ... [illegible] ... **12)** విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే, ప్రభుత్వం, ప్రభుత్వ బాధ్యతలు మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి. **13)** అధీకృత అధికారికి టెండర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని మార్చడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి మరియు ఎటువంటి కారణం చూపకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకానికి సంబంధించిన షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది.

ప్రదేశం : తాడేపల్లి, తేది : 02-10-2024 సం/- అధీకృత అధికారి, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖా కార్యాలయం : # 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ - 520 012.

ఇ-వేలం విక్రయ నోటీసు

(రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9 (1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా : 1) రవి బిజినెస్ మెషిన్స్, గ్రౌండ్ ఫ్లోర్, 29-2-1/3, రామ మందిరం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** ఎన్‌టిఎస్ నం.306, మూల్యాంకనం నం. 20939 (పాత), 183387 (కొత్త), మున్సిపల్ వార్డు నం.21, రెవెన్యూ వార్డు 9, బ్లాక్ నం.8, డో.నం.29-2-1, అశోక్ హాస్పిటల్, విజయవాడ-520 002, ఆంధ్రప్రదేశ్. **2) సజ్జ శ్రీలక్ష్మి,** డో.నం.31-16-35, 1వ అంతస్తు, మాచవరం, విజయవాడ, బుల్లమ్మ వీధి, విజయవాడ-520 004, ఆంధ్రప్రదేశ్. **3) సజ్జ రవి,** డో.నం.31-16-35, 1వ అంతస్తు, మాచవరం, విజయవాడ, బుల్లమ్మ వీధి, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్. **4) సజ్జ శ్రీలక్ష్మి,** డో.నం.29-2-1/3, రామ మందిరం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్.

ఖాతా నం. 10819722, 16191369, పూర్తి బకాయి మొత్తాలు : 30-09-2024 నాటికి రూ.93,08,748/- (తొంబై మూడు లక్షల ఎనిమిది వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు : ..... నిల్.**

స్థిరాస్తి వివరాలు :

సెక్యూరిటీలు-1 షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల రిజిస్ట్రారర్ కార్యాలయం, విజయవాడ గవర్నర్‌పేట, 2వ టౌన్, మున్సిపల్ వార్డు నం.21, రెవెన్యూ వార్డు నం.9, బ్లాక్ నం.8, ఎన్.టి.ఎస్.నం.306, పాత మూల్యాంకనం నం.20939, కొత్త మూల్యాంకనం నం.183387, డో.నం.29-2-1 మరియు విస్తీర్ణం 149.59 చ.గ.లు. భవనం ఉన్న **హద్దులు : అంశం నం.1 : తూర్పు :** 3.6 వెడల్పు మార్గం కొంత మేరకు సుర్రత్రి పడెగమ్మ రమణమ్మ గోడ కొంత మేరకు 32.92 అ.లు., **దక్షిణం :** సుర్రాటి కొండలరావు ఆస్తి 40.0 అ.లు., **పడమర :** పాటిబండ్ల అప్పారావు ఆస్తి 34.0 అ.లు., **ఉత్తరం :** రామిశెట్టి దుర్గమ్మ ఆస్తి 40.25 అ.లు. మధ్యలో సైట్ 149.59 చ.గ.లు. లేదా 125.076 చ.మీ.లు. రెండు అంతస్తుల భవనం మరియు దానిపై అన్నీ ఉపకరణాలు.
మున్సిపల్ రోడ్డు మార్గం యొక్క తూర్పు వైపు **అంశం నం.2 ఉన్న హద్దులు : తూర్పు :** రామమందిరం రోడ్డు గా పిలువబడే మున్సిపల్ రోడ్డు 3.50 అ.లు., **దక్షిణం:** సుర్రటి కొండలరావు ఇతరుల ఆస్తి 35.90 అ.లు., **పడమర :** 1వ అంశం, **ఉత్తరం :** సురటి పడేగమ్మ రమణమ్మ గోడ 35.90 అ.లు. మధ్యలో 13.66 చ.గ.లు. లేదా 11.421 చ.మీ.లు. మార్గం మరియు దానిపై ఉపకరణాలు, 1, 2 అంశముల సైట్ విస్తీర్ణం 163.25 చ.గ.లు. లేదా 136.498 చ.మీ.లు.

రిజర్వు ధర	బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డికు చివరి తేది మరియు సమయం
Rs.1,38,83,967/-	Rs.13,88,397/-	Rs.1,00,000/-	22-10-2024 at 11 AM to 12 Noon	21-10-2024 up to 06:00 p.m

టెండరు కం వేలం అమ్మకపు నియమాలు మరియు నిబంధనలు :

1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. **2)** ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా **https://www.bankeauctions.com** తో **(https://www.bankeauctions.com** తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. [illegible] ... **support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్ డెస్క్ నంబర్ :124-4302020/21/22/23, 7291981124/ 1125 / 1126,** ... **sales@bankeauctions.com, 7291981129.** ... [illegible] ... **మేనేజర్, మెసర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, భవానిపురం, విజయవాడ-520012** ... **21.10.2024** ... **(8919595670), రామచంద్ర 9848102103) (7386748107)** మరియు **వంశీకృష్ణ నహిత్ (9000249815)** ... [illegible]

ప్రదేశం : విజయవాడ, తేది : 02-10-2024 సం/- అధీకృత అధికారి, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

టీమిండియా క్లీన్‌స్వీప్

రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు

కాన్పూర్: బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. రెండో, చివరి టెస్ట్‌లో రోహిత్ సేన బంగ్లాదేశ్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బంగ్లా నిర్దేశించిన 95 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ జైస్వాల్(51) రెండో ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీతో కదం తొక్కాడు. సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(29నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 2వికెట్ల నష్టానికి 26పరుగులతో మంగళవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ జట్టు 146 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో బుమ్రా, అశ్విన్, జడేజాలు చెరో మూడేసి వికెట్లతో సత్తా చాటారు. జడేజా మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి బంగ్లాదేశ్ నడ్డి విరిచాడు. ఇక అశ్విన్, బుమ్రా కూడా తమవంతు సహకారం అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండి యా 52పరుగుల ఆధిక్యత పోను భారత్ 95పరు గుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. ఆ లక్ష్యాన్ని టీమిండియా 17.2ఓవర్లలో రోహిత్(8), జైస్వాల్ (51), గిల్(6) వికెట్లు కోల్పోయి ఛేదించింది. ప్లేయ ర్ ఆఫ్ ది మ్యాచ్ జైస్వాల్, సిరీస్ అశ్విన్‌కు దక్కాయి.

డబ్ల్యుటిసి ఫైనల్ చేరువలో టీమిండియా..

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా మరో మూడు టెస్ట్ మ్యాచుల్లో గెలవాల్సి ఉంది. ఈ ఫైనల్‌కు ముందు టీమిండియా ఎనిమిది టెస్టులు ఆడనుంది. ఇందులో మూడింట గెలిచినా ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్, నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (ఐదు టెస్టులు) ప్రారంభంకానున్నాయి. స్వదేశంలో కివీస్‌తో జరిగే సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేస్తే.. ఆస్ట్రేలియా సిరీస్‌తో సంబంధం లేకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరుతుంది. ఈ సిరీస్ గెలుపుతో భారత్(74.24)తో అగ్రస్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా(62.50)తో 2వ స్థానంలో కొనసాగుతోంది. శ్రీలంక(55.56), ఇంగ్లండ్(42.19)తో 3, 4 స్థానాల్లో ఉన్నాయి.

స్కోర్‌బోర్డు...

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: 233ఆలౌట్
ఇండియా తొలి ఇన్నింగ్స్: 285ఆలౌట్

బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్: షాద్మన్ ఇస్లామ్ (సి)జైస్వాల్ (బి)ఆకాశ్ దీప్ 50, జాకిర్ హసన్ (ఎల్‌బి)అశ్విన్ 10, హసన్ మహ్మద్ (బి)అశ్విన్ 4, మోమినుల్ (సి)కెఎల్ రాహుల్ (బి)అశ్విన్ 2, శాంటో (బి)జడేజా 19, ముష్ఫికర్ రహీమ్ (బి)బుమ్రా 37, లింటన్ దాస్ (సి)పంత్ (బి)జడేజా 1, షకీబ్ (సి అండ్ బి)జడేజా 0, మెహిదీ హసన్ (సి)పంత్ (బి)బుమ్రా 9, తైజుల్ ఇస్లామ్ (ఎల్‌బి)బుమ్రా 0, ఖలీద్ అహ్మద్ (నాటౌట్) 5, అదనం 9. (47ఓవర్లలో ఆలౌట్) 146పరుగులు.
వికెట్ల పతనం: 1/18, 2/26, 3/36, 4/91, 5/93, 6/94, 7/94, 8/118, 9/130, 10/146
బౌలింగ్: బుమ్రా 10-5-17-3, అశ్విన్ 15-3-50-3, ఆకాశ్ దీప్ 8-3-20-1, సిరాజ్ 4-0-19-0, జడేజా 10-2-34-3.

ఇండియా రెండో ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి)హసన్ మహ్మద్ (బి)మెహిదీ హసన్ 8, జైస్వాల్ (సి)షకీబ్ (బి)తైజుల్ ఇస్లామ్ 51, శుభ్‌మన్ (ఎల్‌బి)మెహిదీ హసన్ 6, విరాట్ కోహ్లి (నాటౌట్) 29, పంత్ (నాటౌట్) 4. (17.2ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 98పరుగులు.
వికెట్ల పతనం: 1/18, 2/34, 3/92 **బౌలింగ్:** మెహిదీ 9-0-44-2, షకీబ్ 3-0-19-2, తైజుల్ 5.2-0-36-1.

ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ షెడ్యూల్...

తేదీ	ఎవరెవరికి..?	వేదిక	సమయం
3(గురు)	బంగ్లాదేశ్ × స్కాట్లాండ్	షార్జా	మ.3.30గంIIలకు
	శ్రీలంక × పాకిస్తాన్	షార్జా	రా.7.30గంIIలకు
4(శుక్ర)	దక్షిణాఫ్రికా × వెస్టిండీస్	దుబాయ్	మ.3.30గంIIలకు
	ఇండియా × న్యూజిలాండ్	**దుబాయ్**	**రా.7.30గంIIలకు**
5(శని)	ఆస్ట్రేలియా × శ్రీలంక	షార్జా	మ.3.30గంIIలకు
	బంగ్లాదేశ్ × ఇంగ్లండ్	షార్జా	రా.7.30గంIIలకు
6(ఆది)	**ఇండియా × పాకిస్తాన్**	**దుబాయ్**	**మ.3.30గంIIలకు**
	వెస్టిండీస్ × స్కాట్లాండ్	దుబాయ్	రా.7.30గంIIలకు
7(సోమ)	ఇంగ్లండ్ × దక్షిణాఫ్రికా	షార్జా	రా.7.30గంIIలకు
8(మంగళ)	ఆస్ట్రేలియా × న్యూజిలాండ్	షార్జా	రా.7.30గంIIలకు
9(బుధ)	దక్షిణాఫ్రికా × స్కాట్లాండ్	దుబాయ్	మ.3.30గంIIలకు
	ఇండియా × శ్రీలంక	**దుబాయ్**	**రా.7.30గంIIలకు**
10(గురు)	బంగ్లాదేశ్ × వెస్టిండీస్	షార్జా	రా.7.30గంIIలకు
11(శుక్ర)	ఆస్ట్రేలియా × పాకిస్తాన్	దుబాయ్	రా.7.30గంIIలకు
12(శని)	న్యూజిలాండ్ × శ్రీలంక	షార్జా	మ.3.30గంIIలకు
	బంగ్లాదేశ్ × దక్షిణాఫ్రికా	దుబాయ్	రా.7.30గంIIలకు
13(ఆది)	ఇంగ్లండ్ × స్కాట్లాండ్	షార్జా	మ.3.30గంIIలకు
	ఇండియా × ఆస్ట్రేలియా	**షార్జా**	**రా.7.30గంIIలకు**
14(సోమ)	పాకిస్తాన్ × న్యూజిలాండ్	దుబాయ్	రా.7.30గంIIలకు
15(మంగళ)	ఇంగ్లండ్ × వెస్టిండీస్	దుబాయ్	రా.7.30గంIIలకు
17(గురు)	సెమీఫైనల్-1	దుబాయ్	రా.7.30గంIIలకు
18(శుక్ర)	సెమీఫైనల్-2	దుబాయ్	రా.7.30గంIIలకు
20(ఆది)	ఫైనల్	దుబాయ్	రా.7.30గంIIలకు

హర్మన్‌ప్రీత్ సేన ఈసారైనా సాధించేనా..?

రేపటినుంచి ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

దుబాయ్: మహిళల టి20 ప్రపంచకప్ కప్ టోర్నీ రేపటి(అక్టోబర్ 3)నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో తొలి ట్రోఫీ నిరీక్షణకు తెరదించాలని హర్మన్ ప్రీత్ సేన భావిస్తోంది. ఎనిమిది సీజన్లుగా అందని ద్రాక్షలా ఊరిస్తున్న ట్రోఫీని పట్టేయాలని పట్టుదలతో ఉంది. 2020లో భారత జట్టును ఫైనల్ చేర్చిన హర్మన్‌ప్రీత్ ఇప్పుడు కప్‌తోనే తిరిగి స్వదేశం రావాలన్న కసితో ఉంది. ఐసిసి టీ20, వన్డే వరల్డ్ కప్.. భారత మహిళల జట్టు ప్రతిసారి గట్టెక్కని పరీక్ష ఇది. గత ఎనిమిది సీజనల్లో 2020 మినహా.. టీమిండియా ప్రదర్శన అంత గొప్పగా ఏమీ లేదు. ఆ ఏడాది ఫైనల్ చేరిన భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. 3న బంగ్లాదేశ్-స్కాట్లాండ్‌ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అదేరోజు పాకిస్తాన్-శ్రీలంక మహిళల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టీమిండియా వరల్డ్ కప్ వేటను మొదలెట్టనుంది. గ్రూప్ 'ఏ'లో భారత్‌తోపాటు ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. అలాగే పాకిస్థాన్, శ్రీలంక నుంచి కూడా భారత్‌కు గట్టి పోటీ ఎదురుకానుంది. లీగ్ దశలో హర్మన్‌ప్రీత్ సేన కనీసం 4మ్యాచుల్లో గెలిస్తేనే సెమీస్ బెర్త్ ఖాయం కానుంది. ఈ ఏడాది ఆరంభంలో సొంత గడ్డపై హర్మన్‌ప్రీత్ సేన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లను ఓడించింది. ఓపెనర్ షఫాలీ వర్మ, స్మృతి మంధానలు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. మిడిలార్డర్‌లో ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యతను జెమీమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, రీచా ఘోష్, పూజా వస్త్రాకర్‌కి తోడు పేసర్లు రేణుకా సింగ్, అరుంధతీ రెడ్డి.. స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, ఆశా శోభనలు రాణిస్తే కప్ టీమిండియా చేజిక్కించుకోవడం ఖాయం.

జట్టు: షెఫాలీ, మంధాన, హర్మన్‌ప్రీత్(కెప్టెన్), రోడ్రిగ్స్, యాస్టికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, పూజ వస్త్రాకర్, శ్రేయాంక పాటిల్, హేమలత, సజన, శోభన, రాధా, రేణుక.

3నుంచి టెట్ పరీక్షలు

పాఠశాల విద్యాశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఈనెల 3నుంచి 21వరకు ప్రతిరోజూ రెండు సెషన్లలో జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్‌రామరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి సెషన్ ఉదయం 9.30 గంటల నుంచి 12గంటల వరకు జరుగుతుందని, రెండవ సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఇంత వరకు హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకోని అభ్యర్థులు తమ హాల్ టికెట్లను http//cse.ap.gov.in వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ప్రతిజిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్నా సహాయ కేంద్రానికి ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థి తప్పని సరిగా తన గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సూచించారు.

పట్టా భూములు, డికెటి భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి

● ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పట్టా భూములు, డికెటి భూముల్లో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు గనులశాఖ ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనల మేరకు భూ యజమానులు ఇసుక విక్రయాలు చేసుకునే అవకాశం ఇస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

టిడిపి కార్యాలయంపై దాడి కేసులో 4న తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి కార్యాలయంపై దాడి కేసులో నిందితులైన వైసిపి మాజీ ఎంపీ నందిగం సురేష్, సానుభూతిపరుడు అవుతు శ్రీనివాసరెడ్డి వేర్వేరుగా వేసిన వ్యాజ్యాలపై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇరుపక్షాల వాదనలు మంగళవారం ముగిశాయి. దీంతో ఈ నెల 4న తీర్పు వెలువరిస్తామని జస్టిస్ విఆర్ కె.కృపాసాగర్ మంగళవారం ప్రకటించారు. పోలీసుల తరపున సీనియర్ అడ్వకేట్ సిద్ధార్థ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదించారు. నందిగం విచారణకు సహకరించడం లేదని, దాడి ఘటన వెనుక సురేష్ హస్తం ఉందని చెప్పారు. ఇతర నిందితులను గుర్తించేందుకు నందిగం ఫోను స్వాధీనం చేసుకోవాల్సివుందన్నారు. తన రెండు ఐఫోన్లు పోయాయని చెబుతున్న నందిగం ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదన్నారు. వాట్సప్ మెసేజ్‌లు పరిశీలించాల్సి ఉందన్నారు. దాడి వెనుక ఎవరి ప్రోద్బలం ఉందో తేల్చాలన్నారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తూ, సహ నిందితుల వాంగ్మూలం తప్ప ఘటనలో నందిగం ప్రమేయానికి సంబంధించి ఆధారాలేమీ చూపలేదన్నారు. పోలీస్ కస్టడీ కూడా ముగిసిందని, జైల్లో ఉండాల్సిన అవసరం లేదని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వాదనలు ముగియడంతో ఈ నెల 4న తీర్పు చెబుతామని హైకోర్టు ప్రకటించింది.

విద్యాసాగర్ వినతి తిరస్కరణ

ప్రజాశక్తి-అమరావతి

ముంబై సినీనటి కాదంబరి జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరికి (ఎఫ్ఎస్ఎల్) పోలీసులు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్న వ్యాపారవేత్త కుక్కల విద్యాసాగర్ వినతిని హైకోర్టు తిరస్కరించింది. వాటిని భద్రంగా ఉంచాలని గతంలోనే తాము ఆదేశించామని గుర్తు చేసింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాల్సివుందని చెప్పింది. విచారణను ఈనెల 16కు వాయిదా వేస్తూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

విద్యాసాగర్ రిమాండ్‌పై విచారణ 16కు వాయిదా

నటి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో తనను రిమాండ్ చేయడాన్ని విద్యాసాగర్ సవాల్ చేసిన పిటిషన్ విచారణ ఈ నెల 16కి వాయిదా పడింది. కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు వేసిన పిటిషన్ విషయంలో విజయవాడ కోర్టును పట్టుబట్టరాదన్న గత ఉత్తర్వులను పొడిగించింది. ఈమేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

పలువురి బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

నటి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు సెప్టెంబర్ 13న నమోదు చేసిన కేసులో తమను అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ ఇద్దరు ఐపిఎస్ అధికారులు, ఎసిపి, సిఐ, హైకోర్టు న్యాయవాది వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ గురువారానికి వాయిదా పడింది. మంగళవారం పిటిషనర్ల తరపు వాదనలు ముగిశాయి. ప్రాసెక్యూషన్, బాధిత మహిళ జత్వానీ వాదనలు గురువారం వింటామని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ప్రకటించారు. ఐపిఎస్ కాంతిరాణా టాటా, విశాల్ గున్ని, సిఐ ఎం.సత్యనారాయణ, ఎసిపి కె.హనుమంతరావు, హైకోర్టు లాయర్ ఇనకొల్లు వెంకటేశ్వర్లు తరపున సీనియర్ న్యాయవాదులు ఎన్.శ్రీరామ్, ఓ.మనోహర్ రెడ్డి, వినోద్ కుమార్ దేశ్‌పాండే, న్యాయవాదులు కెఎల్ఎన్. స్వామి, దుష్యంత్‌రెడ్డి వాదించారు.

కుట్రపూరితంగా పిటిషనర్లను కేసులో ఇరికించారన్నారు. చట్ట ప్రకారమే జత్వానీపై ఫిర్యాదు విచారణ చేశారన్నారు. ఆ కేసు పెండింగ్‌లో ఉండగానే ఆమె పోలీసులపై ఇచ్చిన పిర్యాదు ఆధారంగా ఎదురు కేసు నమోదు చెల్లదన్నారు. ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు, అడ్వకేట్ ఇనకొల్లు వెంకటేశ్వర్లు విషయంలో ఈ నెల 3వ తేదీ వరకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులను ఆదేశించింది.



రజనీకాంత్‌కు అస్వస్థత

సోమవారం అర్ధరాత్రి తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న రజనీకాంత్‌ని ఆయన కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. మంగళవారం ఉదయం వైద్యులు ఆయన పొత్తికడుపులో స్టెంట్ వేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మరో మూడు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. రజనీకాంత్ ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు రావడంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. దీంతో ఆయన భార్య లత ఈ విషయంపై మాట్లాడారు. 'ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని' చెప్పారు. ఆయన క్షేమంగా ఉన్నారని తెలియడంతో తలైవా త్వరగా కోలుకోవాలని అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'వేట్టయాన్', 'కూలీ' సినిమాల్లో నటిస్తున్నారు. 'వేట్టయాన్' అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇటీవల జరిగిన సినిమా ఆడియో వేడుకలో రజనీ పాల్గొన్నారు. అనిరుధ్‌తో కలిసి స్టెప్పులు వేశారు.

रजिस्ट्री सं.डी.एल -33004/99 REGD. No. D. L.-33004/99

భారత రాజపత్రం
सी.जी.-डी.एल.-19092024-257232
CG-DL-E-19092024-257232
అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)
అథారిటీ ద్వారా ప్రచురించబడింది

सं.3630] नई दिल्ली, बुधवार, सितम्बर 18, 2024 /भाद्र 27, 1946
No.3630] NEW DELHI, WEDNESDAY, SEPTEMBER 18, 2024/BHADRA 27, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన
న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, 2024

S.O. 3969 (E).— జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3ఎ సబ్-సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి (పూర్వపు పశ్చిమగోదావరి) జిల్లాలోని భూమి యొక్క విస్తీర్ణంలో నిర్వహణ, పర్యవేక్షణ మరియు నిర్మాణం కోసం (విస్తరించడం/ఆరు లేనింగ్ మొదలైనవి), కి.మీ. 15.320 నుండి కి.మీ. 85.204 జాతీయ రహదారి నెంబరు 16 (గుండుగొలను - కొవ్వూరు విభాగం) వరకు భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన మీదట సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజిట్లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3(సి) లో సబ్-సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థ ప్రాధికారికి అంటే సబ్ కలెక్టర్, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలతో తెలియచేయవలెను మరియు సమర్థ ప్రాధికారి ఆక్షేపణదారుకు స్వయంగా గాని లేదా లీగల్ ప్రాక్టిషనర్ ద్వారా విచారించబడేందుకు అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తరువాత సమర్థ ప్రాధికారికి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా నిరాకరిస్తూ ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3సి లోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే చేయబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద తెలియజేసిన భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థ ప్రాధికారి యొక్క కార్యాలయంలో లభిస్తాయి, ప్రయోజనం గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి (పూర్వపు పశ్చిమ గోదావరి) జిల్లాలోని (గుండుగొలను - కొవ్వూరు సెక్షన్) జాతీయ రహదారి నెం.16 పై కి.మీ. 15.320 నుండి కి.మీ. 85.204 వరకు ఉన్న భూమిలో నిర్మాణాలతో లేదా లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

జిల్లా: తూర్పు గోదావరి
https://egazette.gov.in
ప్రచురణ తేదీ : సెప్టెంబర్ 18, 2024
https://egazette.gov.in
https://bhoomirashi.gov.in

[F.No : NHAI/PIU-RJY/LA-3(a)/2016-17/18911/3A]
అభయ్ జైన్, డైరెక్టర్

https://drive.google.com/file/d/1mH2kjnHy6xddOslitVCKSvBy7-pM00yz/view?usp=drive_link

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : చోళాక్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032

ఇ.-వేలం అమ్మకపు ప్రకటన (ఇ.-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2000 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా **కాలమ్ (ఏ)**లో సూచించిన **రుణగ్రహీతకు/హామీదారులకు** ప్రకటన ఇవ్వడమేమనగా ఏమనగా **కాలమ్ (సి)**లో వివరించిన దిగువ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖా పెట్టబడినవి / చార్జ్ చేయబడినవి వాటిని హౌసింగ్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **కాలమ్ (డి)** వివరించినట్లు నిర్మాణాత్మకంగా / భౌతికంగా **స్వాధీనంలోకి** తీసుకున్నారు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అవి దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం **'ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే' మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. ఇందుమూలంగా సంబంధిత రుణగ్రహీత(లు)/తాకట్టుదారులు (మరణించారు)/చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధుల **(తెలిసిన లేదా తెలియకపోయిన)**, ఎగ్జిక్యూటర్స్, ఆడ్మినిస్ట్రేటర్స్, వారసులు మరియు సంబంధిత రుణగ్రహీత(ల) / తాకట్టుదారులు (మరణించారు) యొక్క అసైన్సలకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ **8(6)** క్రింద **కాలమ్ (ఏ)**లో సూచించినట్లుగా ఉంటుంది. అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డు క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.in లో కల్పించిన లింక్‌ను రిఫర్ చేయండి.

క్ర. సం.	[A] రుణ ఖాతా నెంబరు / రుణగ్రహీత(లు) / తనఖాదారు(ల) / హామీదారుల పేరు	[B] రికవరీ చేయబడు బాకీపడిన బకాయిలు (సెక్యూర్డు డెట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డు అసెట్‌కు సంబంధించిన వివరణ	[D] [illegible]	[E & F] రిజర్వు ధర (రూ.లో) / దరావత్తు (రూ.లో)	[G] వేలం తేదీ & సమయం
1.	రుణ ఖాతా నెం : HL03GUT000011797 1) రాంబాబు విశ్వనాధుని 2) విశ్వనాధుని వెంకటేశ్వరమ్మ 3) జగదీష్ కన్నన్ **ఇరువురి నివాసం :** డోర్ నెం.1-255, సంపత్ బాబు కాలనీ, ఆర్‌కె రెసిడెన్సీ, చెరుకుపల్లె, ఆంధ్ర ప్రదేశ్-522 309. **ఇక్కడ కుడా :** అభయ సాయి అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.203, ఆర్‌సి కళాశాల దగ్గర, బేతపూడి గ్రామ పంచాయతీ రేపల్లె మండలం, గుంటూరు, శ్యామల నగర్, 2వ లేన్, రేపల్లె -522 265.	30.09.2024 నాటికి బకాయిలు రూ. 35,17,773/- (రూపాయలు ముప్పైఐదు లక్షల పదిహేడువేల ఏడువందల డెబ్బై మూడు మాత్రమే)	**ఆస్తి షెడ్యూల్ :** గుంటూరు జిల్లా, రేపల్లె ఉప జిల్లా, రేపల్లె మండలం, బేతపూడి గ్రామ పంచతి ఏరియా, **ఐటం నెం.1 :** బేతపూడి గ్రామం, డోర్ నెం. 338/9, 11 నుండి 16 వరకు, సమీప డోర్ నెం.7-173 కలిగిన 798.6 చ.గ.ల విస్తీర్ణంలో, అభయ సాయి అపార్ట్‌మెంట్ పేరుతో అపార్ట్‌మెంట్ ఖాళీగా ఉన్న స్థలం. **సరిహద్దులు : తూర్పు:** విచారపు నాగమాయి వదిలిన 12 అ.ల వెడల్పు రోడ్డు 160',7", **దక్షిణం:** జె.జె.ఎల్.రోడ్-45'.0", **పడమర:** మునగాల పప్పయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం-161'.0", **ఉత్తరం:** గోగినేని సుధాకర్ రావుకు చెందిన స్థలం-42'.6". పై సరిహద్దులలో అవిభక్త మరియు పేర్కొనబడని 1/16వ వాటా అనగా 49.91 చ.గ.లు., మొత్తం 798-6 చ.గ.లు, లేదా 670.82 చ.మీ.ల సైట్ **ఐటం నెం.2 :** పై పేర్కొన్న ఐటెమ్ నెం.1లోపు అభయ సాయి అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.203. **సరిహద్దులు : తూర్పు:** 4 అ.ల వెడల్పు కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. 1130చ.అ.ల ప్లింత్ ఏరియా బాల్కనీ మరియు కార్ పార్కింగ్ మొదలైన వాటితో అభయ సాయి అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.203తో పాటు అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్స్‌తో.	[illegible]	రూ. 16,20,000/- (రూపాయలు పదహారు లక్షల ఇరవైవేలు మాత్రమే) / రూ. 1,62,000/- (రూపాయలు ఒకలక్షా అరవైరెండు వేలు మాత్రమే)	24.10.2024 మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు పత్రంలో నియమాలను అనుసరించి 5 నిమిషాల ఆటోమెటెడ్ పొడగింపులతో)
2.	రుణ ఖాతా నెం : HL05RAS000000220 1) మాధవరావు గడిపూడి 2) గడిపూడి సుబయమ్మ **ఇరువురి నివాసం :** డోర్ నెం.1-46, రాములవారి ఆలయం దగ్గర, శావల్యపురం, ఆంధ్రప్రదేశ్ - 522 646. **ఇక్కడ కుడా :** డోర్ నెం.1-46, పొట్లూరు ఆంజనేయస్వామి ఆలయం దగ్గరలో, శావల్యపురం-522 646.	30.09.2024 నాటికి బకాయిలు రూ. 35,19,004/- (రూపాయలు ముప్పైఐదులక్షల పందొమ్మిదివేల నాలుగు మాత్రమే)	గుంటూరు జిల్లా, పొట్లూరి గ్రామ పంచాయితీ ప్రాంతం, పొట్లూరి గ్రామ నం. 520-డి, విస్తీర్ణం 0-04 1/2 సెంట్లు = 217-8 చ.గ.ల ఖాళీగా ఉన్న ఇంటి స్థలం, ఇప్పుడు ఆర్‌సిసి జి +1 భవనంతో అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు ఉన్నాయి: **సరిహద్దులు : తూర్పు:** గడిపాడు పూమచంద్రరావు ఆస్తి, **దక్షిణం:** గాడిపూడి నరేంద్ర ఆస్తి, **పడమర:** గాడిపూడి గోవిందరాజులు ఆస్తి, **ఉత్తరం:** రోడ్డు.	[illegible]	రూ. 19,50,000/- (రూపాయలు పందొమ్మిది లక్షల యాభైవేలు మాత్రమే) / రూ. 1,95,000/- (రూపాయలు ఒకలక్షా తొంబైఐదు వేలు మాత్రమే)	
3.	రుణ ఖాతా నెం : HL05RAS000008981 HL11RAS000047267 1) కుంభ రాజశేఖర్ 2) కోటేశ్వరమ్మ కుంభం **ఇరువురి నివాసం :** డోర్ నెం.10-96/1, కావూరు అంబేద్కర్ నగర్, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522 611. **ఇక్కడ కుడా :** డోర్ నెం.10-96/1ఏ, వార్డు నెం.6, అంబేద్కర్ కాలనీ, కావూరు, గుంటూరు, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, చిలకలూరి పేట, ఆంధ్రప్రదేశ్-522611. **ఇక్కడ కుడా :** సర్వే నెం.225/బి, కావూరు గ్రామం, చర్చ్ దగ్గర, అంబేద్కర్ కాలనీ-522 611.	30.09.2024 నాటికి బకాయిలు రూ. 27,84,311/- (రూపాయలు ఇరవైఏడు లక్షల ఎనభైనాలుగువేల మూడువందల పదకొండు మాత్రమే)	గుంటూరు జిల్లా, నరసరాపేట జిల్లా రిజిస్ట్రీ, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, కావూరు గ్రామం చిలకలూరిపేట మండలం, సర్వే నెం.225/బి లోని 160 చదరపు గజాల విస్తీర్ణం, 1100 చ.అ.ల గ్రౌండ్, 1100 చ.అ.ల మొదటి, 1100 చ.అ.ల రెండవ అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్ (ప్లాన్ ప్రకారం) డోర్ నెం.10-96/1తో అన్ని ఫిక్చర్‌లు మరియు వాటి ఫిట్టింగ్‌తో. **సరిహద్దులు : తూర్పు:** నా స్వంత సైట్, **దక్షిణం:** 8 అ.ల వెడల్పు సొంత బజార్, **పడమర:** యేసుపోగుల యేసు దాసు సైట్, **ఉత్తరం:** సందెపాగ నాగమ్మ సైట్. ల	[illegible]	రూ. 26,00,000/- (రూపాయలు ఇరవైఆరు లక్షలు మాత్రమే) / రూ. 2,60,000/- (రూపాయలు రెండు లక్షల అరవైవేలు మాత్రమే)	

1) ఆస్తి తనిఖీచేయు తేది : 22-10-2024 2) కనీస బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10000/-
3) బిడ్ / ధరావతు / పాల్గొనుటకు అభ్యర్థన లేఖను సమర్పించుటకు తేది : 23-10-2024న సా. 5.00 గం.ల వరకు

*** రుణ ఒప్పందం, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో వర్తించే తదుపరి వడ్డీతో పాటు చెల్లింపు తేదీ మరియు / లేదా దానిఅమలు తేదీ వరకు.**
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం, లేదా బిడ్ డాక్యుమెంట్ పొందడం కోసం మరియు ఏవైనా ఇతర సందేహాల కోసం, దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్** కంపెనీకి చెందిన అధికారులైన **శ్రీ రాజోలు సాయి కిషోర్, మొబైల్ నెం. 9603972369**, ఇ-మెయిల్ ఐడి : rajolusai@chola.murugappa.com / **శ్రీమొహమ్మద్ అబ్దుల్ క్వాజీ, మొబైల్‌నెం.7305990872** వారిని సంప్రదించవడి. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**కి చెందిన అధీకృత అధికారికి సంబంధించిన అత్యుత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు పై స్థిరాస్తులు / సెక్యూర్డు అసెట్స్‌కు సంబంధించి రుణభారాలు లేవు.

తేది : 01-10-2024
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

homefirst We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతతకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.(3) ప్రకారం దిగదువ నిర్ణీత ఆస్తులను కాలంనెం.(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినది/చార్జ్ చేయబడినది, ఇందు దిగువ వివరించిన దాని బకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బకాయిలను రాబట్టుటలకు ప్రతిపాదిస్తున్నారు మరియు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అదిఅక్కడ అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు బకాయి కాలం(1) ప్రకాం రుణగ్రహీత(లు) &సహ-రుణగ్రహీతల నుండి బకాయిల మొత్తాల రికవరీ కొరకు **"ఆన్ లైన్"** ద్వారా వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీతలు &సహ-రుణగ్రహీతల పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ధరావత్తు మొత్తం	వేలం యొక్క తేది & సమయం	ధరావత్తు & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	గుగులోతు నాగమణి, ల్యానవర్తి రాంబాబు, గుగులోతు తిరుపతమ్మ	ఫ్లాట్ నెం.1, రాక్షస రెసిడెన్సీ, 3వ అంతస్తు, ఆర్ఎస్ నెం.194/2ఏ, 194/2బి, ప్లాట్ నెం.5, గులోడి గ్రామం & జిపి, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521225.	4-Mar-24	1,277,231	8-May-24	1,500,000	150,000	18-10-2024 (11am-2pm)	16-10-2024 (upto 5pm)	9346543553

నియమ& నిబంధనలు

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారు పేరు
కంపెనీ పేరు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్. (ఆక్షన్ టైగర్) హెల్ప్‌లైన్ నెం.: 079-35022160/ 149/ 182 సంప్రదించు వ్యక్తి: రామ్ శర్మ-8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం-రూ.10,000/-. వెబ్‌పోర్టల్: (https://homefirst.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలంప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధరణ నియమాలు & నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణబారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలంకు ఉంచబడు ఆస్తి యొక్క టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లైయింలు/హక్కులు/ బకాయిలును సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణబారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లైయింలు/ హక్కులు/ బకాయిల బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

SARFAESI, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన.

రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుటు కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 02-10-2024, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ప్రజా సమస్యలపై సమర భేరి

- అక్టోబరు 15 -నవంబరు 15 మధ్య ప్రచారోద్యమం
- ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకంగా 7న నిరసన దినం
- సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు

న్యూఢిల్లీ : ప్రజా సమస్యలపై సిపిఎం సమర భేరి మోగించింది. అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోబరు 15 – నవంబరు 15 మధ్య ప్రతి రాష్ట్రంలో వారం రోజులపాటు ప్రచారోద్యమం నిర్వహించాలని నిర్ణయించింది. జమిలి ఎన్నికల ప్రతిపాదనకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలని పిలుపునిచ్చింది.

సెప్టెంబరు 29, 30 తేదీల్లో ఢిల్లీలో సమావేశమైన సిపిఎం కేంద్ర కమిటీ ఈమేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. ఇటీవలి కాలంలో మరణించిన సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, ఇతర నేతలకు ఘనంగా నివాళి ఘటిస్తూ సంతాప తీర్మానాలను కేంద్ర కమిటీ ఆమోదించింది.

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తగ్గించాలి

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 89.40 డాలర్ల నుండి 73.59 డాలర్లకు పడిపోయింది. అంటే దాదాపు 18శాతం దాకా తగ్గింది. కానీ, మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు, చమురు ఉత్పత్తి కంపెనీలు దేశీయ రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేదు.

పెట్రోల్, డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తున్నాయి. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసరాల ధరలు పెరగడానికి హేతువులవుతున్నాయి.

ఈ అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రచారోద్యమం నిర్వహించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేసింది.

'ఒక దేశం, ఒకే ఎన్నిక' ప్రజాస్వామ్య విరుద్ధం, ఫెడరల్ వ్యతిరేక చర్య

రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించిన ఒక దేశం, ఒక ఎన్నిక భావనను కేంద్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయి. రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఐదేళ్ళ కాలపరిమితిని కల్పిస్తున్న రాజ్యాంగ పథకాన్ని ఇది ఉల్లంఘిస్తుంది. రాష్ట్రాల, ఎన్నికైన చట్టసభల హక్కులను నులిమివేసే కేంద్రీకృత, ఏకపక్ష వ్యవస్థను ఇది తీసుకొస్తుంది.

ఈ అప్రజాస్వామిక, సమాఖ్య వ్యతిరేక చర్యను నిరసిస్తూ ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

పశ్చిమ బెంగాల్‌లోని ప్రజా ఉద్యమానికి మద్దతు

ఆర్‌జికార్ ఆస్పత్రిలో పని చేస్తున్న జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి కేంద్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలోని ఆరోగ్య రంగంతో సహా అన్ని రంగాల్లో రాజ్యమేలుతున్న పాలక పార్టీ–క్రిమినల్ సంబంధాలకు వ్యతిరేకంగా కూడా ఈ ప్రజా ఉద్యమం కొనసాగుతున్నది.

వైద్య సిబ్బంది భద్రత, రక్షణ కోసం పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని తీసుకురావాలని దేశవ్యాప్తంగా మెడికల్ సిబ్బంది చేస్తున్న డిమాండ్‌కు సిపిఎం మద్దతిస్తోంది.

పలు ఇతర రాష్ట్రాల్లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న నేరాల పట్ల కూడా కేంద్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

నిర్మలా సీతారామన్‌పై కేసు

ఎన్నికల బాండ్ల పథకం ద్వారా విరాళాలను బలవంతంగా రాబట్టుకున్నారంటూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, తదితరులపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని కేంద్ర కమిటీ గమనంలోకి తీసుకుంది. ఈ కేసును సక్రమంగా దర్యాప్తు చేయాలని, ఇందుకు సంబంధించి ఆర్థిక మంత్రిని ఇంటరాగేట్ చేయాలని పార్టీ డిమాండ్ చేసింది.

సమ్మె పోరాటాలకు మద్దతు

తమిళనాడులోని కాంచీపురంలో సమ్మె చేస్తున్న శాంసంగ్ కార్మికులకు కేంద్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి గల హక్కును వినియోగించుకోవడానికే కార్మికులు సమ్మె చేస్తున్నారు. అయితే కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించేది లేదంటూ శాంసంగ్ భీష్మించుక్కూర్చొంది. ఇప్పటివరకు యూనియన్ నమోదుకు కార్మిక శాఖ కూడా అనుమతించకపోవడం దురదృష్టకరం.

వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని, యూనియన్ రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు ప్రభుత్వానికి కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

సెప్టెంబరు 28 నుండి నిరవధిక సమ్మెకు దిగిన ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ (ఎఫ్‌ఎస్‌ఎన్‌ఎల్) కార్మికులకు కేంద్ర కమిటీ సంఘీభావం తెలిపింది. లాభాలు ఆర్జిస్తున్న మినీ రత్న కంపెనీ ఎఫ్‌ఎస్‌ఎన్‌ఎల్‌ను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ కార్మికులు సమ్మెకు దిగారు. జపాన్ బహుళ జాతి కంపెనీకి ఈ కంపెనీని విక్రయించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా వుంది. దేశంలో కీలకమైన ఉక్కు పరిశ్రమలో ఎఫ్‌ఎస్‌ఎన్‌ఎల్ భాగమైనందున ఇది స్వీయ ఓటమి చర్యగా వుంది.

దిగజారుతున్న మణిపూర్ పరిస్థితి

మణిపూర్‌లో పరిస్థితి మరింతగా దిగజారుతుండడం పట్ల కేంద్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లోయ, కొండ ప్రాంత జిల్లాల సరిహద్దుల్లోని ప్రాంతాలపై దాడులు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. మౌలికమైన సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయి. ఈ పరిస్థితి ఘర్షణలకు దారి తీస్తోంది. జాతుల విభజన మరింత ముదిరే పరిస్థితులకు ఇది దారితీస్తోంది.

మణిపూర్ పట్ల కేంద్రం తన బాధ్యతను విడనాడిందనేది అత్యంత స్పష్టంగా కనిపిస్తోంది. గత 16 మాసాల్లో ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్‌లో పర్యటించకపోవడమనే వాస్తవం దీనికి బలం చేకూరుస్తోంది. సమస్యను పరిష్కరించడానికి అవసరమైన రాజకీయ చర్చలు, పరిష్కారాలకు అనువైన పరిస్థితులు సృష్టించే దిశగా తీసుకోవాల్సిన మొదటి చర్య ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తొలగించడమని సిపిఎం పునరుద్ఘాటిస్తోంది.

అన్ని కమ్యూనిటీల ప్రజల హక్కులకు హామీ కల్పించడంతో పాటు శాంతి, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు అనువైన పరిస్థితిని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకుని, ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ చర్చల ప్రక్రియను ప్రారంభించాలి.

ఇజ్రాయిల్‌కు దారుణమైన మద్దతు

పాలస్తీనియన్ల ప్రయోజనాలకు మద్దతునిస్తూ భారత్ దీర్ఘకాలంగా అనుసరిస్తూ వచ్చిన విధానాన్ని మోడీ ప్రభుత్వం విడనాడింది. ఆక్రమిత భూభాగాల నుండి 12 మాసాల్లోగా ఇజ్రాయిల్ వైదొలగాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానం పెట్టి దానిపై ఓటింగ్ జరిపితే భారత్ ఓటు వేయకుండా గైర్హాజరైంది.

భారత్‌లో తయారయ్యే ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఇజ్రాయిల్‌కు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం అనుమతిస్తోంది. ఈ ఆయుధాలను గాజాలో ఇజ్రాయిల్ సాయుధ బలగాలు ఉపయోగిస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధాల ఎగుమతులపై తక్షణమే నిషేధం విధించాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

ప్రచారోద్యమం పిలుపులు

గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోతకు పాల్పడి అక్టోబరు 7కి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజును నిరసన దినంగా పాటించాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. పార్టీ శాఖలన్నీ ఆ రోజున నిరసన దినం పాటించాలని కేంద్ర కమిటీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది.

1. జమిలి ఎన్నికల ప్రతిపాదనను వ్యతిరేకించాలి.
2. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా,అలాగే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తగ్గించాలి.
3. నిరుద్యోగం, మౌలిక సేవల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి.
4. మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు, నేరాలను అణచివేసేందుకు చర్యలు చేపట్టాలి.

అక్టోబరు 15 నుండి నవంబరు 15 వరకు ప్రతి రాష్ట్రంలో వారం పొడవునా ప్రచారోద్యమం నిర్వహించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

డిమాండ్లు నెరవేర్చకపోతే విధుల్లోకి వెళ్లం

- కొల్‌కతా జూనియర్ డాక్టర్లు

కొల్‌కతా : మమతాబెనర్జీ ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే మళ్లీ విధుల్లోకి వెళ్లమని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. ఈమేరకు మంగళవారం వైద్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటివరకూ దీదీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటనలు రాకపోవడంతో మంగళవారం నుంచి జూనియర్ డాక్టర్లు మరోసారి నిరసనలకు దిగారు. ఈరోజు ఆందోళనల్లో పాల్గొన్న జూనియర్ వైద్యుడు అనికేత్ మహతో మీడియాతో మాట్లాడుతూ.. 'వైద్యుల భద్రత కోసం మేము కోరుతున్న డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రావడం లేదు. నేటికి 52 రోజులు అవుతున్నా ఇంకా మాపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మమతాబెనర్జీ మాకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ప్రస్తుతం మేమున్న పరిస్థితుల్లో విధులకు గైర్హాజరవడం మినహా మాకు వేరే మార్గం లేదు. అందుకే నేటి నుంచి మళ్లీ నిరసనల్లోకి దిగాం' అని అన్నారు. కాగా, ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ అండ్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థిని దారుణంగా హత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే.

థాయిలాండ్‌లో ఘోరం

- స్కూలు బస్సు మంటల్లో చిక్కుకొని 25 మంది మృతి

బ్యాంకాక్ : థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ శివారు ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఘోరం చోటుచేసుకుంది. విహార యాత్రకు వెళ్లిన ఒక స్కూలు బస్సు మంటల్లో చిక్కుకున్న ప్రమాదంలో 25 మంది సజీవదహనమయ్యారు. వీరిలో 22 మంది విద్యార్థులు కాగా మరో ముగ్గురు ఉపాధ్యాయులు. ఈ దారుణ ఘటనలో మరో 16 మంది గాయపడ్డారు. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి బస్సు తిరిగివస్తుండగా ఈ ఘటన జరిగిందని, ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారని థాయ్‌ల్యాండ్ రవాణా మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో 38 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు పేర్కొంది. ఈ ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి షినవత్రా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జపాన్ కొత్త ప్రధానిగా ఇషిబా

టోక్యో : జపాన్ పాలక లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) కొత్త నేత షిగెరు ఇషిబా మంగళవారం కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అసాధారణ జరిగిన పార్లమెంట్ సమావేశంలో జరిగిన ఓటింగ్ సందర్భంగా ప్రతినిధుల సభలో 461 ఓట్లకు గానూ 291 ఓట్లను, కౌన్సిలర్ల సభలో 242 ఓట్లకు గానూ143 ఓట్లను గెలుచుకున్న ఇషిబా దేశ 102వ ప్రధానిగా లాంఛనంగా ఎన్నికయ్యారు. రక్షణ, వ్యవసాయ, అటవీ, మత్స్య శాఖల మంత్రిగా పనిచేసిన ఇషిబా ఎల్‌డిపి పాలసీ రీసెర్చ్ కౌన్సిల్ చైర్మన్‌గా కూడా పని చేశారు. 38ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో జపాన్ గ్రామీణ కమ్యూనిటీల పునరుద్ధరణ కోసం ప్రధానంగా కృషి చేశారు. గతంలో నాలుగుసార్లు ఎల్‌డిపి నాయకత్వ పదవికి ఇషిబా పోటీ పడినా ఎన్నడూ విజయం సాధించలేదు. ఈసారి ఐదవ విడతలో విజయం సాధించారు. గత వారం జరిగిన ఈ పోటీ ఇక తన చివరి రాజకీయ పోరు అని ఆయన వ్యాఖ్యానించారు.

ఉక్కు కాంట్రాక్టు కార్మికుల కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి నుండి కదిలేది లేదని ప్రకటించారు. అర్ధరాత్రి సమయంలో కూడా అక్కడే బైఠాయించి ఆందోళన కొనసాగిస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా బుధవారం ఉదయం 10 గంటలకు అఖిలపక్ష కార్మిక సంఘాలు రాస్తారోకోకు పిలుపునిచ్చాయి. కాగా, రీజినల్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) వద్ద ఉక్కు యాజమాన్యం, కాంట్రాక్టు కార్మికుల సంఘాలతో ఉదయం 10.30 గంటలకు చర్చలు జరగనున్నాయి.

ఏం జరిగింది...?

గత నెల ఒకేసారి 4,200 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తూ, ఆన్‌లైన్‌లో వారి గేట్ పాసులను రద్దు చేస్తూ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం నిర్ణయించిన సంగతి తెలిసిందే ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకుని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో మాట్లాడడంతో తాత్కాలికంగా కాంట్రాక్టు కార్మికులను బయోమెట్రిక్ లేకపోయినప్పటికీ పనిచేసుకోవడానికి లోపలికి అనుమతించారు. తాజాగా గేట్ పాసుల రంగు మార్చి బయోమెట్రిక్ లేని వారిని స్టీల్‌ప్లాంట్‌లోకి అనుమతి ఇవ్వరనే వార్త దావానంలా విశాఖ స్టీల్‌ప్లాంట్ మొత్తం వ్యాపించింది. ఇప్పటి వరకు ఇచ్చిన పసుపు రంగు పాసులకు బదులు తెలుపు రంగు పాసులు ఇస్తారని వార్త రావడంతో ఒక్కసారిగా కార్మికులు కోపోద్రిక్తులయ్యారు. పసుపు రంగు పాస్ ఉంటే ప్లాంట్‌లోకి వెళ్లడానికి మూడు నెలల వరకూ అనుమతి ఉంటుంది. తెలుగు రంగు పాస్ అయితే నెల రోజులు మాత్రమే అనుమతి ఇస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం సుమారు ఆరు వేల మంది కార్మికులు ఇడి వర్క్స్ భవనాన్ని ముట్టడించారు. తమ సమస్య పరిష్కరించే వరకూ ఇక్కడి నుంచి కదిలేదిలేదని కార్మికులు తేల్చి చెప్పారు. కార్మిక సంఘాల నేతలతో ఇడి వర్క్స్ అధికారులు జరిపిన చర్చల్లో కాంట్రాక్ట్ కార్మికులకు పాత పద్ధతిలోనే పాస్‌లు జారీ చేయాలని, ఒకరిని కూడా విధుల్లో నుంచి తొలగించడానికి వీలులేదన్ని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ అంశం తన పరిధిలో లేదని స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి దృష్టికి తీసుకెళ్తామని, అక్కడి నుంచి అనుమతి వచ్చాక అందరికీ గేట్ పాసులు మంజూరు చేస్తామని ఇడి వర్క్స్ అధికారులు హామీ ఇచ్చారు.

ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై సిబిఐ కేసు మూసివేత

ఏడేళ్ల వేధింపుల అనంతరం విముక్తి

న్యూఢిల్లీ : ఎన్‌డిటివి మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై అక్రమంగా బనాయించిన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) మంగళవారం మూసివేసింది. 2009లో రుణ సెటిల్మెంట్‌లో భాగంగా ఐసిఐసిఐ బ్యాంకుకు రూ.48 కోట్ల మేర నష్టాన్ని కలిగించారంటూ వీరిద్దరిపై 2017లో నమోదైన కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టింది. అప్పటి నుంచి ఏడేళ్ల పాటు దర్యాప్తు సాగించిన సిబిఐ..ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌కి వ్యతిరేకంగా ఎటువంటి సాక్ష్యాధారాలు లభించలేదని కేసును మూసివేస్తూ మంగళవారం నాడు సిబిఐ తన క్లోజర్ రిపోర్టును సమర్పించింది.

క్వాంటమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు చెందిన సంజయ్ దత్ ఫిర్యాదు మేరకు 2017లో సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. రాయ్‌లకు చెందిన ఆర్‌ఆర్‌పిఆర్ హోల్డింగ్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ఎన్‌టిడిలో 20 శాతం వాటాను పబ్లిక్ ఓపెన్ ఆఫర్ కింద దక్కించుకోవడానికి ఇండియా బుల్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ నుంచి రూ.500 కోట్లు రుణంగా తీసుకున్నట్లు సంజయ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆ తర్వాత ఈ రుణాన్ని చెల్లించడానికి 19 శాతం వార్షిక వడ్డీ రేటుతో ఐసిఐసిఐ బ్యాంకు నుంచి రూ.375 కోట్లు ఆర్‌ఆర్‌పిఆర్ హోల్డింగ్స్ అప్పుగా తీసుకుందని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ రుణానికి కొల్లటరల్‌గా తమ మొత్తం షేర్లను రాయ్స్ హామీ (ప్లెడ్జ్)గా చూపెట్టారని, కానీ ఈ విషయాన్ని సెబీ కి కానీ లేదా సమాచార, ప్రసారాల మంత్రిత్వశాఖకు కానీ తెలియజేయలేదని ఫిర్యాదులో ఆరోపించారు.

ఈ నేపథ్యంలోనే 2022లో అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ దొడ్డి దారిన ఎన్‌డిటివిని కైవసం చేసుకుంది. రైతుల ఆందోళనలను, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలను ఎండగడతూ కథనాలు ప్రసారం చేస్తుండటంతో ప్రణయ్ రాయ్ నేతృత్వంలోని ఎన్‌డిటివిపై కేంద్రం కక్ష సాధింపులకు పాల్పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్‌డిటివి అదానీ వశమైంది. ఎన్‌డిటివిని వీడి బయటకు వచ్చి ప్రత్యామ్నాయ మాధ్యమాలను ఏర్పాటు చేసిన ప్రణయ్ బృందం మోడీ సర్కార్‌పై నిర్భయంగా పోరాడుతూనే వస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపి మోడీ సర్కార్ ఎన్ని వేధింపులకు గురి చేసినా ప్రణయ్ రాయ్ బృందం లొంగలేదు. ఇన్నేళ్ల వేధింపుల తర్వాత చేసేదేమీ లేకపోవడం సిబిఐ సాక్ష్యాధారాలేవీ లేవని కేసు మూసివేసింది. ఇది ప్రణయ్ రాయ్ అనుసరించిన స్వతంత్ర పాత్రికేయ విలువలకు దక్కిన విజయం అని హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

వరద సాయం కింద రాష్ట్రానికి రూ.1036 కోట్లు

- పలు రాష్ట్రాలకు నిధులు విడుదల చేసిన కేంద్రం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వరదలు, భారీ వర్షాలతో ఇటీవల అతలాకుతలం అయిన పలు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నామమాత్రపు నిధులు విడుదల చేసింది. జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేరళ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు చేసిన విజ్ఞప్తులను మోడీ సర్కార్ పట్టించుకోలేదు. ప్రాణ నష్టంతో పాటు వేలాది కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించిన రాష్ట్రాలకు కూడా తక్కువ నిధులే కేటాయించడంపై విమర్శలు వస్తున్నాయి. దాదాపు ఏడు వేల కోట్లపైగా నష్టం వాటిల్లిన ఆంధ్రప్రదేశ్‌కు వరద సాయం కింద రూ.1,036 కోట్లను మాత్రమే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణకు రూ.416.80 కోట్లు కేటాయించింది. కేరళలో కొండ చరియలు విరిగిపడిన విపత్తుతో దేశం మొత్తం తల్లడిల్లినా కేంద్రం మాత్రం రూ.145.60 కోట్లు విదిల్చింది. ఈ రాష్ట్రాలతో పాటు మొత్తం 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు రూ.5,858.60 కోట్లు కేంద్రం నిధులు మంజూరు చేసింది. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్(ఎస్‌డిఆర్‌ఎఫ్) నుంచి కేంద్ర వాటాగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్(ఎన్‌డిఆర్‌ఎఫ్) నుంచి అడ్వాన్స్‌గా ఈ నిధుల్ని విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. మహారాష్ట్రకు రూ.1,492 కోట్లు, అస్సాంకు రూ.716 కోట్లు, బీహార్‌కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కి రూ.189.20 కోట్లు, మణిపూర్‌కు రూ.50 కోట్లు, మిజోరాంకు రూ.21.60 కోట్లు, నాగాలాండ్‌కు రూ.19.20 కోట్లు, సిక్కింకు రూ.23.60 కోట్లు, త్రిపురకు రూ.25 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.468 కోట్లు కేంద్రం విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు దేశంలోని 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రూ.14,958 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది.

లడ్డూ వివాదంతో విభేదాలు సృష్టించే కుట్ర

- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల లడ్డూ వివాదంతో హిందువులకు, క్రైస్తవులకు మధ్య విభేదాలు సృష్టించే కుట్ర జరుగుతోందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్ అన్నారు. ఈ విభేదాలను ఆపాలనే సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. మంగళవారం నాడిక్కడ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. లడ్డూ వివాదంతో తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) ప్రతిష్ట దెబ్బతిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ వివాదంపై రాజకీయ నేతలు మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి కలిసినట్లు పాల్ చెప్పారు. ఈ సందర్భంగా హైడ్రా కూల్చివేతల అంశం గురించి ఆయనతో చర్చించినట్లు తెలిపారు. వందల కొద్ది ఇళ్లను ఎలాంటి నిబంధనలు, పద్ధతులు పాటించకుండా కూల్చేయడం సరికాదని రేవంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు పాల్ చెప్పారు.

మానవాళి అభివృద్ధి కోసం మహత్తర విజయాలు

- చైనా జాతీయ దినోత్సవం సందర్భంగా జిన్‌పింగ్ పిలుపు

బీజింగ్ : మానవాళి శాంతి, అభివృద్ధి కోసం మరిన్ని మహత్తర విజయాలు సాధించాలని, మరింత గొప్పగా సేవలందించాలని చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలటరీ కమిషన్ చైర్మన్ కూడా అయిన జిన్‌పింగ్ దేశ 75వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. మంగళవారం చైనా జాతీయ దినోత్సవం. ఈ కార్యక్రమానికి 3వేల మందికి పైగా దేశ, విదేశీ ఆతిథులు హాజరయ్యారు. తొలుత అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దేశవ్యాప్తంగా ఈ వేడుకల్లో పాల్గొనేందుకు తరలివచ్చిన వివిధ తరగతుల ప్రజలకు, సైనికులకు, సైనికాధికారులకు అభినందనలు తెలిపారు. హాంకాంగ్, మకావు ప్రత్యేక పాలనా ప్రాంతాల ప్రజలకు, ప్రవాసీ చైనీయులకు కూడా ఆయన శుభాభినందనలు తెలియజేశారు. దేశాభివృద్ధికి అన్ని వేళలా మద్దతునిస్తున్న మిత్ర దేశాలకు, అంతర్జాతీయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు. చైనాను బలమైన దేశంగా తీర్చి దిద్దుతూ, చైనా ఆధునీకరణ క్రమాన్ని అనుసరించడం ద్వారా అన్ని రంగాల్లో జాతీయ పునరుజ్జీవనాన్ని సాధించాలన్నదే ఈ కొత్త శకంలో సాగించే కొత్త ప్రయాణమని జిన్‌పింగ్ పేర్కొన్నారు. మహత్తరమైన ఈ ప్రయాణాన్ని నిలకడగా ముందుకు తీసుకుని పోవడమే దేశ వ్యవస్థాపక దినోత్సవానికి మనమందించే సరైన నివాళి అవుతుందని అన్నారు. ఒక దేశం రెండు వ్యవస్థలు విధానాన్ని సంపూర్ణంగా, నమ్మకంగా, కృత నిశ్చయంతో అమలు చేయాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. చైనా లక్షణాలతోకూడిన సోషలిజం పంథాను అనుసరించాలని, అన్ని రంగాల్లో సంస్కరణలు మరింతగా తీసుకురావాలని , శాంతియుత అభివృద్ధికి కట్టుబడి వుండాలని పిలుపునిచ్చారు.

తీయాన్మెన్ స్క్వేర్ వద్ద వ్యవస్థాప దినోత్సవ వేడుకల్లో ఒక భాగం. ఇన్‌సెట్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న జీజిన్‌పింగ్

పోలీసులు అరెస్టు చేయక ముందు ప్రదర్శనలో అగ్రభాగాన నడుస్తున్న వాంగ్‌చుక్

పర్యావరణ కార్యకర్తలపై పోలీసు జులుం

- వాంగ్‌చుక్, మరో 150 మంది కార్యకర్తల నిర్బంధం

న్యూఢిల్లీ : పర్యావరణ కార్యకర్తలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కన్నెర్ర చేసింది. 'క్లయిమేట్ మార్చ్' చేపట్టేందుకు రాజధాని న్యూఢిల్లీ వైపు తరలి వస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, మరో 150 మందిని పోలీసులు ఢిల్లీ సరిహద్దుల వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. క్లయిమేట్ మార్చ్ నేపథ్యంలో వేరువేరు కారణాలను సాకుగా చూపుతూ రాజధానిలో పలు ప్రాంతాల్లో ఈ నెల 5వరకు నిషేధాజ్ఞలు విధిస్తూ పోలీసులు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయంటూనే వాంగ్‌చుక్, ఇతరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత సెప్టెంబరు 1 నుంచి వాంగ్‌చుక్ నేతృత్వంలో క్లయిమేట్ మార్చ్ శాంతియుతంగా కొనసాగుతూవస్తోంది. హర్యానాలోని సింఘూ సరిహద్దు వద్ద సోమవారం రాత్రి తనను పోలీసులు నిర్బంధిస్తున్నారంటూ వాంగ్‌చుక్ సామాజిక మాధ్యమాల్లో తెలిపారు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఆయనతో పాటు 150 మందిని వేరువేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

క్లిష్టమైన ప్రాంతాలు దాటుకుంటూ...

లెహ్‌లో గత నెల 1వ తేదీన వాంగ్‌చుక్ నేతృత్వంలో క్లయిమేట్ మార్చ్ ప్రారంభమైంది. అప్పటి నుండి వాంగ్‌చుక్, ఆయనతో పాటు ఉన్న 150 మంది లడఖ్ వాసులు కాలినడకన వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించారు. సముద్ర మట్టానికి 17,000 అడుగుల ఎత్తులో ఉన్న తగ్లాంగ్ పా పాస్ సహా పలు క్లిష్టతరమైన ప్రాంతాలను దాటుకుంటూ వారు గమ్యస్థానం వైపు అడుగులు వేశారు. మంగళవారం ఢిల్లీ చేరుకొని, బుధవారం గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించాలని వారు భావించారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు కింద లడఖ్‌కు రక్షణ కల్పించాలన్న తమ డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తేవడమే ఈ మార్చ్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అంతేకాదు...హిమాలయాలలో వాతావరణ మార్పుల కారణంగా తలెత్తుతున్న సమస్యలను భారతీయులతో పాటు ప్రపంచానికి అంతటికీ తెలియజేయాలన్నది కూడా వారి ఉద్దేశం.

ఆమోదయోగ్యం కాదు : రాహుల్

పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను, ఆయనతో పాదయాత్ర చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడంపై ప్రతిపక్ష నేతలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న వయోధికులను ఎందుకు నిర్బంధించారని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిలదీశారు. పోలీసుల చర్య దారుణమని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. దేశ రాజధానిలో ప్రవేశించేందుకు ప్రతి వ్యక్తికీ హక్కు ఉన్నదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.

స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా సత్యాన్వేషణ

- వికీలీక్స్ అధినేత జూలియన్ అసాంజె

న్యూయార్క్ : స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా, సత్యాన్వేషణ కొనసాగేలా, కొందరి ప్రయోజనాల కోసం ఎందరో గొంతుకలను అణచివేయకుండా చూసేందుకు తమ వంతు కృషి సాగించాలని ప్రజలకు ముఖ్యంగా పాత్రికేయులకు వికీలీక్స్ వ్యవస్థాపకులు జూలియన్ అసాంజే పిలుపునిచ్చారు. వ్యవస్థ గాడి తప్పినందునే అవాస్తవ న్యాయాన్ని కాదని స్వేచ్ఛను ఎంచుకున్నానని చెప్పారు. అమెరికా సైనిక రహస్యాలను బహిర్గతం చేశారన్న ఆరోపణలపై జైల్లో ఉన్న ఆయన ఈ ఏడాది జూన్‌లో విడుదలైన సంగతి తెలిసిందే. అమెరికా యుద్ధోన్మాద వికృత రూపాన్ని వికీలీక్స్ ద్వారా బయటపెట్టిన ప్రజావేగుగా ఆయన ప్రపంచ ప్రాచుర్యం పొందారు. అత్యంత గట్టి భద్రతా ఏర్పాట్లు కలిగిన బ్రిటన్ జైల్లో ఐదేళ్ళు నిర్బంధంలో వుండడంపై యురోపియన్ పార్లమెంట్ కౌన్సిల్ ఒక నివేదికను ప్రచురించింది. ఈ సందర్భంగా అసాంజే మాట్లాడారు. విడుదల అనంతరం బహిరంగంగా ఆయన మాట్లాడటం ఇదే తొలిసారి. తన స్వేచ్ఛను రక్షించుకునేందుకు చేసిన న్యాయపరమైన, చట్టపరమైన పోరాటం, ప్రయత్నాలు సరిపోలేదని, అందుకే అమెరికా గూఢచర్య ఆరోపణల నేరాన్ని అంగీకరించాల్సి వచ్చిందని తెలిపారు. వ్యవస్థ సక్రమంగా పనిచేయనందునే తాను స్వేచ్ఛను పొందలేకపోయానని అన్నారు. ఏళ్ళ తరబడి కారాగారంలో మగ్గిపోయిన అనంతరం జర్నలిజం నేరాన్ని అంగీకరించిన తర్వాతనే తాను స్వేచ్ఛా ప్రపంచంలోకి వచ్చానన్నారు. 'నేను చివరకు అవాస్తవిక న్యాయం కంటే స్వేచ్ఛను ఎంచుకున్నా. జర్నలిజం, విశ్వసనీయ వర్గాల నుంచి సమాచార సేకరణ, వాటిని బహిర్గతం చేశానని అంగీకరించినందునే జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. జర్నలిజం నేరం కాదు. స్వేచ్ఛాయుత, సమాచార సమాజానికి మూలస్తంభం. ముఖ్య అంశం ఏంటంటే.. తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు జర్నలిస్టులను విచారించవద్దు' అని ఐరోపా కౌన్సిల్‌లోని న్యాయ, మానవహక్కుల వ్యవహారాల కమిటీ ముందు జూలియన్ అసాంజే చెప్పారు.

మీకోసం

గారెలు వండేటప్పుడు నూనె పేలకుండా ఉండాలంటే కాగిన నూనెలో ఒక చెంచా నెయ్యి వేయాలి.

జీవన సౌరభం

ఓటమి నేర్పిన పాఠాలు గుర్తుపెట్టుకుని గెలవడం నేర్చుకోవాలి.

అలసత్వం తెచ్చిన ముప్పు

పల్లె రైతు యొకడు పాడిపసుల పెంచి
పాలనమ్ముచుండె పట్నమందు
పాల చిక్కదనము వ్యాపారమును పెంచ
మంచిపేరు వచ్చె సంచితముగ

మిగులు పాలగాచి పెరుగు మిన్న చిలికి
వెన్నకాచి నేతి ఘటము పేర్మి కూర్చి
పట్నమందున అమ్మగా ప్రజలు మెచ్చె
చేయు వ్యాపారమున చాల చేయి తిరిగె

నేతి వ్యాపారమందున నీతి తోడ
రుచియు నాణ్యతలెన్నగా శుచికి తోడ
ధనము కీర్తి కూడెను చాల త్వరితముగను
శ్రద్ధయున్న చోట పెరుగు సంపదెపుడు

ఒక్కనాడు రైతు ఊరికి బోవగా
పనుల నప్పజెప్పె భార్యకపుడు
వెన్న తీయుటయన వేగిర పడుమనె
మోసగించకనెను ముక్కబెట్టి ...

సేవకులకు నీవు చెప్పరాదు పనులు
నేతి కాచుటంత నీవె చేయు
తప్పు జరిగినాక తప్పించుకోలేము
శ్రద్ధ చూపుమనుచు సుద్దు జెప్పె

భర్త వెడలిపోయె పరదేశము పనుల
భార్య విడిచిపెట్టె బంటులకును

పాలు తీసి కాచి వేళకు తోడేసి
పెరుగు చిలుకు పనులు విసుగు చేత

మూడురోజులు మీగడ మురగబెట్టి
ఆరు దినముల వెన్నల నంట గాచి
తీరుబడిగ చేయ దొడగు వీరి పనుల
కంపుగొట్టె నేతి సరుకు కడవలందు

మేలుగూర్చెడి కార్యమందున
మిక్కటించెను నష్టముల్
కాలయాపన చేసికొన్నను
కాలదన్నును సౌఖ్యముల్

ఎప్పటి కప్పుడు పనులను
తప్పనిసరి చేయుచుండ తడబాటవకన్
తప్పించుననుకూలత
తప్పును చీవాట్లు తొలగు దారిద్ర్యమ్ముల్

ఆలసించిన మించును కాలవశము
ఆలసించిన అమృతమ్మె ఔను విషము
ఆలసించ నశించును చాల నిజము
ఆలసించకు పనులను అహరహమును

– నాగమంజరి గుమ్మా
99856 67500.

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.



నేను గీసిన బొమ్మ

దాసరి క్రాంతి
2వ తరగతి
విజయవాడ

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

టీనేజర్ల పెంపకంలో జాగ్రత్తలు అవసరం

మనిషి జీవితంలో అతి మధురమైనది కౌమార దశ (టీనేజ్). ఈ వయస్సులో పిల్లలను క్రమపద్ధతిలో ఉండేలా చేయటం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల బాధ్యత. ఎలాంటి తప్పటడుగులు వేసినా జీవితంలో అనేక సమస్యలు కొని తెచ్చుకుంటారు. టీనేజ్‌లో వచ్చే సమస్యల్లో భావోద్వేగాలు, శరీరంలోనూ, మానసికంగా వచ్చే బాహ్య, అంతర్గత మార్పులు ఇట్టే తెలిసిపోతాయి. అబ్బాయిలూ, అమ్మాయిలూ తమకు తాము ప్రాధాన్యం ఇచ్చుకుంటారు. ప్రతి చిన్న విషయాన్ని తీవ్రంగా తీసుకుంటారు. ఇంట్లో వాళ్లు అర్థం చేసుకోలేదనో, స్నేహితులు గేలిచేస్తున్నారనో కొందరు తమలో తామే కుమలిపోతుంటారు. ఒక్కోసారి అల్లరి శృతిమించిన వీళ్లను ఎవరైనా తక్కువ చేసి మాట్లాడినా తట్టుకోలేరు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు టీనేజ్ పిల్లల ప్రవర్తన, కదలికలను ఒకింత కనిపెట్టి ఉండటం మంచిది.



మంచీ, చెడు గురించి చెప్పే వారేరీ?

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అమ్మ, అమ్మమ్మ, నాయనమ్మ, నాన్న, తాత ఇలా ఇంట్లోని పెద్దలు పిల్లలు ఎలా మెలగాలో చెప్పేవారు. ఇప్పుడు న్యూక్లియర్ ప్యామిలీలుగా మారటంతో కుటుంబ సభ్యులతో గడిపే తల్లిదండ్రులు, పిల్లలు చాలా తక్కువమంది ఉంటున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసే వారైతే వారి ప్రయార్టీలు తమ ఉద్యోగం, వ్యాపారం అభివృద్ధిపైనే కేంద్రీకరిస్తున్నారు. తద్వారా పిల్లలతో గడపటం చాలా తక్కువగా ఉంటోంది. గతంలో ఇంట్లోని పెద్దవాళ్లు చందమామ కథలు చదివి చెప్పటం, సుమతీ శతకాలు వల్లె వేయించటం వంటివి చేయించేవారు. ఇప్పుడు అవి ఉండటం లేదు. అంతా కంప్యూటర్, టీవీలకు అతుక్కుపోవటమే జరుగుతోంది.

నైపుణ్యాలు అలవర్చుకోవాలి

కౌమార దశ (టీనేజ్) శారీరకంగా తలెత్తే సమస్యలు సమర్థంగా ఎదుర్కొనేందుకు తగిన నైపుణ్యాలు అలవర్చుకోవడం ఎంతో అవసరం. బలాలు, బలహీనతలు, ఇష్టాయిష్టాలు, శక్తి సామర్థ్యాలను గుర్తించడం, తమను తాము కొత్తగా ఆవిష్కృతం చేసుకునేలా 'జీవన నైపుణ్య విద్య' దోహదపడుతుంది. ఏ బరువూ, బాధ్యతలూ లేకుండా హాయిగా, స్వేచ్ఛగా తిరిగే బాలబాలికలు పెద్దలుగా మారే మధ్య స్థితి కాబట్టి శారీరకంగా, మానసికంగా, భావోద్వేగ పరంగా, సామాజికంగా వేగంగా అభివద్ధి చెందుతూ, కొత్త సామర్థ్యాల్ని పెంపొందించుకుంటారు. కొత్త పరిస్థితుల్ని ఎదుర్కొనే దశలో పిల్లలను అప్రమత్తం చేయాల్సి వుంటుంది. యవ్వన దశలో వేగంగా జరిగే అనేక శారీరక, మానసిక, భావోద్వేగ, మేథోపరమైన మార్పులు క్రమపద్ధతిలో జరుగుతాయి. వాటి నియంత్రణపై సమగ్రమైన అవగాహన ఇళ్లల్లోనూ, విద్యాలయాల్లో కల్పించాల్సిన అవగాహన ఎంతైనా ఉంది.

భయాందోళనలు వద్దు

పిల్లల్లో 12 నుంచి 17 సంవత్సరాల మధ్యలో శారీరకంగా అనేక మార్పులు వస్తుంటాయి. ప్రస్తుత సమాజంలో ఆహార నియమాల్లో వచ్చిన మార్పులు, అధిక ప్రొటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవటం ద్వారా కూడా హార్మోన్ల ఉత్పత్తి జరుగుతోంది. అమ్మాయిలూ, అబ్బాయిల్లో ఈ టీనేజ్‌లో వచ్చే మార్పులతో భయపడకూడదు. ఇళ్లల్లో తల్లితండ్రులు, విద్యాలయాల్లో ఉపాధ్యాయులు కూడా అవగాహన కల్పించాలి. ఆడపిల్లల్లో వచ్చే మార్పులపై ప్రధానంగా తల్లి చర్చించాలి. తినే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు వంటివి తీసుకోవటం ద్వారా హార్మోన్ల ఉత్పత్తి సక్రమంగా జరుగుతుంది. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 'కౌమార దశ క్లినిక్'లు నిర్వహించేవారు. పిల్లలకు ప్రతిరోజూ ఒక గంటపాటు టీనేజ్ సమస్యలపై అవగాహన కల్పించేవారు. తద్వారా వారు భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవచ్చో తెలుసుకునేవారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంగా ఉన్న సమయంలో పాఠశాలలు, కళాశాలల స్థాయిలో సైకాలజిస్టులతో క్లాసులు ఉండేవి. ఆ తర్వాత నుంచి అలాంటి తరగతులు ఉండటం లేదు. మళ్లీ అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే మంచిది. టీనేజ్‌లో వచ్చే సమస్యలు–పరిష్కార మార్గాలుపై అవగాహన కల్పిస్తే వారే సక్రమ మార్గంలో పయనించే అవకాశం ఉంటుంది.

భావోద్వేగాల నియంత్రణ అవసరం

కౌమార బాలికలు శరీరంలో జరిగే మార్పుల్ని, భావోద్వేగపరమైన మార్పుల్ని, పెల్లుబుకుతున్న లైంగిక స్పందనల్ని కూడా తట్టుకోవాలి. శారీరక మార్పులు భావోద్వేగపరమైన ఒత్తిడిని, అలసటను, అకస్మాత్తుగా, వేగంగా జరిగే మూడ్ మార్పుల్ని కలగజేస్తాయి. చిరాకు, భయం, ఆందోళన, స్థిమితం లేకపోవడం మొదలైన లక్షణాలు కనపడతాయి. చిన్న విషయాలకు, అప్రధానమైన అంశాలకు భావోద్వేగపరంగా చలించిపోవడం ఈ వయసువారి లక్షణం. ఫ్యాషన్ దుస్తులు, మ్యాచింగ్ నగలు, బొట్లు, గాజులు, జోళ్ళు, పువ్వులు, సెంట్లు, శిరోజాలంకరణ పట్ల మోజు పెరుగుతుంది. తల్లిదండ్రుల్ని ఎదిరించి మాట్లాడడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వారి మాటను లెక్కచెయ్యకపోవడం జరుగుతుంది. చదువుమీద శ్రద్ధాసక్తులు తగ్గి, కొంతమంది దురలవాట్లకు లోనయ్యే ప్రమాదం వుంది. పరిస్థితులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు, వ్యక్తిత్వవికాస నిపుణులు అవగాహన కల్పిస్తే భావోద్వేగాలను నియంత్రించుకునే అవకాశం ఉంటుంది.

ఈ జాగ్రత్తలు తీసుకోవటం మేలు

మానసిక సమస్యలు పరిష్కరించుకోవటానికి నిపుణుల సహాయం అవసరమైనప్పటికీ టీనేజర్లు తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవటానికి అనేక వ్యూహాలు అవలంభించొచ్చు.

- ఆందోళనలు, ఒత్తిడులను తగ్గించుకోవాలి.
- శారీరక వ్యాయామంతో ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఉత్తేజాన్నిస్తుంది. గేమ్స్, డ్యాన్స్, ఎక్సర్‌సైజ్ లాంటివి దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.
- భావోద్వేగ నియంత్రణకు, జ్ఞాపకశక్తికి నిద్ర చాలా ముఖ్యం. అందువల్ల కంటినిండా నిద్ర ఉండేలా చూసుకోవాలి.
- స్నేహితులు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయల మద్దతు పరిస్థితులను మెరుగుపర్చుకోవటానికి సహాయపడుతుంది.
- సంగీతం, సాహిత్యం, డ్రాయింగ్ వంటి క్రియేటివ్ యాక్టివిటీస్‌లో పాల్గొనటం ద్వారా తమ భావాలను వ్యక్తం చేయొచ్చు.
- మానసిక ఆరోగ్యానికి పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల వంటి పోషకాహారాన్ని భోజనంలో భాగం చేసుకోవాలి.

- ఎం.వి.రాజు,
సీనియర్ ప్రొఫెసర్, సైకాలజీ విభాగం అధిపతి,
ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం
9393101813

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68